బుధ వారం
01-11-2023
సంపుటి - 08,
సంచిక - 376
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

○ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టండి

- ఓటు వేసేటప్పుడు ఆగమాగం కావొద్దు
- పదవుల కోసం ఎన్నో గంగిరెద్దులు వస్తాయ్
- పదేళ్లలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని ఒక్కసారి చూడండి
- గతంలో ఎన్ని కష్టాలు పడ్డాం : సిఎం కెసిఆర్
- సాగర్ ఆయకట్టుకు శాశ్వత పరిష్కారం
- నీటి సమస్యలు తొలగించే చర్యలకు శ్రీకారం
- డిండి ప్రాజెక్టుతో దేవరకొండ సస్యశ్యామలం
- అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి మీ కళ్లముందే ఉంది
- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో బోల్తా కొట్టొద్దు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిఎం కెసిఆర్ ప్రచారం

**హుజుర్‌నగర్,అక్టోబర్31(సమ సమాజం):** ఓటును దుర్వినియోగం చేయొద్దు.. ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటేయండి అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు సూచించారు. యువత ఆలోచించాలి. ఈ దేశం, రాష్ట్రం మీది.. రేపటి బతుకుదెరువు మీది. ఓటు అనేది అలవోకగా వేసేది కాదు.. అది మన భవిష్యత్‌ను మారుస్తుంది. ఓటును దుర్వినియోగం చేయొద్దు అని కేసీఆర్ కోరారు. హుజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మీ అందరూ గతంలో చాలా ఎన్నికలు చూశారు.. చాలా సార్లు ఓట్లు కూడా వేశారని కేసీఆర్ తెలిపారు. నేను ప్రతి సభలో చెప్తున్నా.. ప్రజస్వామ్య పరిణితి సంతరించుకోవాల్సిన లక్షణం ఏంటంటే.. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి మంచి చెడులను విచారించి ఓటు వేస్తే ఎన్నికల్లో ప్రజలు గెలుస్తరు. లేదంటే నాయకులు గెలుస్తరు. ప్రజలు గెలిచే ఎన్నికనే నిజమైన ప్రజాస్వామిక ఎన్నిక. అప్పుడే ప్రజలకు అభివృద్ధి జరుగుతుంది. మీ అందర్నీ ప్రార్థించేది ఒక్కటే.. ఏది నిజమో తేల్చిన తర్వాత ఓటు వేయాలని కోరుతున్నారు. పార్టీకి ఒకరు నిలబడుతారు. కానీ వ్యక్తుల వెనుక పెద్ద పార్టీ ఉంటది. ఆయా పార్టీల చరిత్ర ఏంది..? వైఖరి ఏంది..? దృక్పథం ఏంది..?



4వ పేజీలో...

## డిసెంబరు 31లోగా శివసేన ఎమ్మెల్యేల అనర్హతపై తేల్చాలన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, అక్టోబర్31(సమ సమాజం):** మహారాష్ట్రలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే, ఏక్‌నాథ్ శిందే) వర్గాలకు ఎమ్మెల్యేలు పరస్పరం దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై డిసెంబరు 31లోగా చెందిన నిర్ణయం తీ సుకోవాలని స్పీకర్ రాహుల్ నర్వేకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫిరాయింపుల నిరోధం కోసం తీ సుకువచ్చిన రాజ్యాంగంలోని 10వ అధికరణం పవిత్రతను కాపాడాల్సిన అవసరాన్ని ఈ సందర్భం గా నొక్కి చెప్పింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయాన్ని జాప్యం చేయడానికి.. విధానపర వివాదాల్లో చిక్కుకుపోవడాన్ని అనుమతించబోమని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. అదేవిధంగా అజిత్ పవార్ సహా తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఎన్సీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను వచ్చే ఏడాది జనవరి 31లోగా తేల్చాలని ధర్మాసనం ఆదేశించింది.

## కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతావా?



కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేస్తానంటున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం సంధించారు. కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..? అని మంత్రి ప్రశ్నించారు. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో ఏర్పాటు చేసిన రామారెడ్డి, మాచారెడ్డి మండలాల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు.


- గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు కామారెడ్డిలో సిఎం పోటీ
- కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం
- మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కెటిఆర్

**కామారెడ్డి, అక్టోబర్31(సమ సమాజం):** ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో ప్రతిపక్షాల ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయి. కామారెడ్డి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది. రాష్ట్రం మొత్తం కామారెడ్డి వైపు చూస్తున్నది. గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. ఒక నాయకునికి కావల్సింది ప్రాంతం అభివృద్ధి, ప్రజల సంక్షేమం. రాష్ట్రంలోని 119 నియోజిక వర్గాల ప్రజలు కేసీఆర్ గారిని అభిమానిస్తున్నారు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం. ప్రభుత్వం వచ్చాక వచ్చే అరు నెలల్లో మద్దిమల్ల నుంచి మాచారెడ్డికి కాళేశ్వరం ద్వారా సాగునీరు తీసుకొస్తాం' అని అన్నారు. 'గిరిజన బిడ్డల పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రాబోయే రోజుల్లో అర్హులందరి పోడు భూములకు పట్టాలు ఇస్తాం. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన నాయకుడు కేసీఆర్. కామారెడ్డి కోసం రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తరు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు వేస్తే తప్పు చేసిన వాళ్లం అవుతాం. సిమెంట్, సలకా

3వ పేజీలో...

## సర్క్యులర్‌లో ఆర్‌బీఐ తెలిపింది

ప్రభుత్వాలను పడగొట్టే ఉల్లి ఘాటు!




నిత్యావసరాల ధరలు పెరుగుదలకు ప్రభుత్వాలను నిందించటం సహజం. సాధారణ పరిస్థితులలో ధరల పెరుగుదల ప్రభావం ప్రభుత్వాలపై అంతగా ఉండదు. కానీ ఎన్నికల వేళ ధరలు పెరిగితే మాత్రం ఇబ్బందిగా పరిణమిస్తుంది. నవంబర్‌లో ఐదు రాష్ట్రాల శాసనసభలకు, వచ్చే సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉల్లి ఘాటు తప్పేలా లేదు. కొద్ది నెలల క్రితం ఉల్లి ధరలు ఆకాశాన్ని తాకి ఆ తర్వాత దిగి వచ్చాయి. ప్రజలు ఊపిరి పీల్చుకునే లోపే టమాటా ధరలు కొండెక్కాయి. ఎట్టకేలకు అవి సాధారణ స్థాయికి చేరడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు.

3వ పేజీలో...

## ప్రచారంలో తామే ముందు

- నేడు బిజెపి అభ్యర్థుల ఫైనల్ :
- కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం : బిజెపి ఎంపి లక్ష్మణ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (సమ సమాజం):** తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో తాము ముందున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేపు (బుధవారం) తెలంగాణ, రాజస్థాన్ అభ్యర్థుల లిస్ట్ ఫైనల్ చేస్తామని తెలిపారు. బీసీ సీఎం ప్రకటనపై అనూహ్య స్పందన వస్తోందన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులను ఖండిస్తున్నామన్నారు. వివేక్ వెంకటస్వామిపై గత ఆరు నెలల నుంచి



3వ పేజీలో...

## ప్రజాస్వామ్యంలో దాడులు తగదు

- సిఎం దగ్గర పనితరం... పగతనం కనపడదు
- చిల్లర రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,అక్టోబర్31(సమ సమాజం):** ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం గురించి విపక్షనేతలు దిగజారి మాట్లాడుతున్నారని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సీనియర్ నాయకులు కూడా చిల్లర మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు. గతంలో ఇలాంటి ఘటనలు జరగలేదని చెప్పారు. హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ కొత్త



3వ పేజీలో...

## బీజేపి, బీఆర్ఎస్ వైఎస్సార్సీపీ మూడు పార్టీలు ఒక్కటే : నారాయణ

చంద్రబాబు మీద కక్షతో కావాలనే కేసులు



**న్యూఢిల్లీ, అక్టోబర్31(సమ సమాజం):** బీజే, బీఆర్ఎస్ వైఎస్సార్సీపీ ఈ మూడు పార్టీలు ఒక్కటేనని, అనేక విషయాల్లో మూడు పార్టీలు కుమ్మక్కయ్యాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ మూడు పార్టీలకు పూర్తిస్థాయి అవగాహన ఉందని, అనేక విషయాల్లో బీజేపీ, బీఆర్ఎస్, వైఎస్ఆర్సీపీ కలిసే ఉన్నాయని, అన్ని విషయాల్లో మూడు పార్టీలకు అవగాహన ఉందని ఆరోపించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడం సంతోషమన్నారు. అనారోగ్య

3వ పేజీలో...


## ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా గుహనాథన్ ప్రమాణ స్వీకారం

**అమరావతి, అక్టోబర్31(సమ సమాజం):** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ గుహనాథన్ నరేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్




3వ పేజీలో...

## దుబ్బాకలో బంద్ ప్రశాంతం



**సిద్దిపేట, అక్టోబర్31(సమ సమాజం):** దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. వ్యాపార, దుకాణాలు, పాఠశాలలు, మార్కెట్లు స్వచ్ఛందంగా మూసివేశారు. దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు, రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బాక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మృత్యుంజయ హోమం, ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్, భూంపల్లి, చేగుంట, నార్సింగి మండలాల్లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది.

## బిఆర్ఎస్‌ను కలవరపెడుతున్న కాంగ్రెస్



3వ పేజీలో...

- భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ప్రచారం
- కరెంట్,దళితబంధు, రైతుబంధు, ధరణిలపై ప్రచారం
- కాంగ్రెస్‌వి హత్యా రాజకీయాలంటూ దుమారం రేపే యత్నం

## పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసులు

- దుబ్బాకలో బిఆర్ఎస్ నాయకులు గుంపులుగా తిరిగితే ఏం చేశారు
- బిఆర్ఎస్‌లకేనా భద్రతా.. బిజెపి అభ్యర్థులకు అవసరం లేదా : ఎంఎల్ఏ రఘునందన్‌రావు

**సిద్దిపేట, అక్టోబర్ 31 (సమ సమాజం):** పోలీసులు పూర్తి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రఘునందన్ మాట్లాడుతూ "దుబ్బాక ఎన్నికలు ఇంత సెన్సిటివ్‌గా మారడానికి అక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటమే కారణం. బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తి బీజేపీ మద్దతుదారుడిగా మీడియాలో, నాతో చాట్ చేసినట్లు సోషల్ మీడియాలో అవుతున్న ప్రచారంపై పోలీసులు స్పందించాలి. బీజేపీ కార్యకర్తలు కనిపిస్తే కేసులు పెట్టే పోలీసులకు అధికార పార్టీ ఆగడాలు



3వ పేజీలో...

# చిమ్మని చీకట్ల నుంచి దివ్వెల వెలుగులోకి తెలంగాణ

■ కరెంట్ కష్టాలను తీర్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ■ ఒకప్పుడు కరెంట్ ఉంటే వార్త.. నేడు కరెంట్ పోతే వార్త

■ చిన్న గ్రామాలకు సైతం నిరంతర విద్యుత్ ■ స్వరాష్ట్ర ఏర్పాటుతో కరెంట్ కష్టాలను అధిగమించిన కెసిఆర్ ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబర్ 31 (సమ సమాజం):** చీకట్లలో మగ్గుతారంటూ శాపనార్థాలు పెట్టిన కాంగ్రెస్ నేతలకు షాక్ తగిలింది. కేవలం ఆరంటే ఆరు నెలల్లోనే గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు 24 గంటల నిరంత రాయ విద్యుత్తును అందిస్తూ.. అందరి దృష్టినీ ఆకర్షించింది తెలంగాణ. 2014 జూన్ 2 నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే నాటికి రాష్ట్రంలో చిమ్మ చీకట్లు. పంటలు పండక, అప్పుల బాధతో రైతుల చావులు, ఆత్మహత్యలు అప్పట్లో సర్వసాధారణం. కోతలు లేవు. పవర్ హాలిడేలు అసలే లేవు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అప్పట్లో కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త..! తెలంగాణ ఏర్పడ్డ వెంటనే సీఎం కేసీఆర్ విద్యుత్తు రంగంపై దృష్టి సారించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా దేవులపల్లి ప్రభాకర్‌రావును నియమిస్తూ జీవో నెం. 1 విడుదల చేశారు. మొదటి సమీక్షా సమావేశం కూడా విద్యుత్తుపైనే. ట్రాన్స్‌మిషన్ నష్టాలను 2.52 శాతానికి (2022-23లో) తగ్గించగలిగారు. డిస్కంల నష్టాలను గణనీయంగా తగ్గించారు. 24 గంటల విద్యుత్తును మొదటగా గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అందించేలా చర్యలు తీసుకున్నారు. తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలోని విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తిని పెంచారు. అవసరాలకు అనుగుణంగా స్వల్పకాల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారు. ఎక్స్ఛేంజీ నుంచి విద్యుత్తును కొనుగోలు చేశారు. దీంతో రాష్ట్రం ఏర్పడిన కేవలం ఆరు నెలల్లోనే గృహ, వాణిజ్య, పరిశ్రమల రంగాలకు 24 గంటల విద్యుత్తును అందించగలిగారు. వ్యవసాయానికి 9 గంటల పాటు విద్యుత్తును అందించారు. విద్యుత్తు సరఫరా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు రూ.40,470 కోట్లను ఖర్చు పెట్టారు. ఇక 2018 జనవరి ఒకటి నుంచి దేశం యావత్తూ ఆశ్చర్యపడేలా వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా, నాణ్యమైన పూర్తి ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. ఇప్పుడు దేశంలోనే అత్యంత నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్తు 24 గంటలపాటు ఎక్కడ ఉంటుందంటే.. ఒక్క తెలంగాణ తప్పితే మరే రాష్ట్రం కనుచూపు మేరలో కనపడదు. విభిన్న భౌగోళిక పరిస్థితులు.. తెలంగాణలో భౌగోళిక విభిన్నత కారణంగా సాగునీరు అనేది కాలువల ద్వారా అందించడం కష్టం. ఇటు కృష్ణా.. అటు గోదావరి రెండు నదుల కంటే తెలంగాణ భూభాగం ఎత్తులో ఉంటుంది. అందుకే రాష్ట్రంలో వ్యవసాయం బోర్లు, బావులపైనే ఆధారపడి ఉంటుంది. ఈ బోర్లు, బావుల్లోంచి నీటిని తోడుకునేందుకు విద్యుత్తు అవసరం. కానీ సొంత రాష్ట్రం ఏర్పడేంత వరకు కూడా ఉమ్మడి ప్రభుత్వాలు వ్యవసాయానికి విద్యుత్తును అందించడంపై దృష్టి సారించలేక పోయాయి.

దీంతో తెలంగాణ రైతులు తమ పంటలు సాగు చేసుకునేందుకు.. తమ అదృష్టాన్ని, వరుణ దేవున్ని నమ్ముకునేవారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే. అలా మార్చడానికి ఉపయోగపడ్డది 24 గంటల పూర్తి ఉచిత విద్యుత్తు సరఫరా పథకం. వేల కోట్లతో వ్యవస్థల బలోపేతం.. 'రైతులకు ఎంత చేసినా తక్కువే' అని సీఎం కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు ఎప్పుడూ చెబుతుండే మాట. నిజానికి సాగునీరు, పెట్టుబడి, కావాల్సి నంత విద్యుత్తు అందుబాటులో ఉంటే.. రైతులు బంగారం పండిస్తారనేది సీఎం కేసీఆర్‌కు అపారమైన నమ్మకం. ఆ నమ్మకాన్ని సాధించేందుకే రూ.వేల కోట్లను వెచ్చించారు. వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయ విద్యుత్తును అందించడానికి కావాల్సిన మౌలిక వ్యవస్థలను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారు. ఇందుకు సాంకేతిక అంశాలపైనా ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుతోపాటు విద్యుత్తు రంగ నిపుణులతోనూ సీఎం చర్చించే వారు. ట్రాన్స్‌కోలో అతి ముఖ్యమైన 400 కేవీ సబ్ స్టేషన్లను, 220 కేవీ సబ్‌స్టేషన్లను గణనీయంగా పెంచారు. మొత్తం ఈహెచ్‌టీ లైన్ల పొడవును భారీగా పెంచారు. డిస్కంల పరిధిలో 33 కేవీ సబ్‌స్టేషన్లను, ఎల్టీ లైన్ల పొడవును పెంచారు. రాష్ట్రం రాకముందు ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్ శాతం 30 ఉంటే.. దీనిని 7 శాతానికి తగ్గించగలిగారు. లో ఓల్టేజీని అరికట్టారు. ఇందుకోసం సుమారు 4.05 లక్షల డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లను అదనంగా చేర్చారు. పీటీఆర్‌ల సంఖ్యను కూడా 3272 నుంచి 5694కు పెంచడంతో.. ఫెయిల్యూర్ శాతం గణనీయంగా తగ్గింది. వ్యవసాయానికి మూడో వంతు.. రాష్ట్రంలో వినియోగమయ్యే విద్యుత్తులో దాదాపు 33 శాతం.. అంటే, మూడో వంతు విద్యుత్తు వ్యవసాయా నికే వినియోగిస్తున్నట్టు అధికారులు లెక్కలు వేశారు. వానకాలంలో కంటే.. యాసంగిలో వ్యవసాయానికి విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉంటుందనేది వాస్తవం. యాసం గిలో పంటలు చేతికొచ్చేంత వరకు విద్యుత్తు వినియో గం ఎక్కువగా ఉంటుంది. డిస్కంల వారీగా కాస్త హెచ్చుతగ్గులు ఉన్నప్ప టికీ.. మొత్తంగా రాష్ట్ర వినియోగంలో 33 శాతం విద్యుత్తు వ్యవసాయ రంగం వినియోగించుకుంటుందనే చెప్పవచ్చు. పేదలకు రాయితీ.. డిస్కంలకు సబ్సిడీ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు, అలాగే వ్యవసాయానికి పూర్తి ఉచితంగా అందిస్తున్న విద్యుత్తు కోసం 2023-24లో రూ. 11,500 కోట్లను సబ్సిడీగా అందించింది. దీనికి తోడుగా.. డిస్కంలకు రూ. 9,161 కోట్లను అదనపు సబ్సిడీ (2016-17 నుంచి 2021-22 వరకు)గా అందించింది. అలాగే ఉదయ్ స్కీం కింద తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని డిస్కంలకు సంబంధించిన రూ. 8,293 కోట్ల రుణాలను టేకోవర్ చేసింది. తలసరి విద్యుత్తు వినియోగం.. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందుతున్నది అనడానికి కొలమానంగా తలసరి విద్యుత్తు వినియోగాన్ని చూస్తారు. రాష్ట్రం వచ్చేనాటికి ఇది 1,196 యూనిట్లే. 2021-22 సంవత్సరంలో 2,126 యూనిట్ల తలసరి విద్యుత్తు వినియోగం నమోదయ్యింది. అదే సమయంలో దేశంలో సగటు తలసరి విద్యుత్తు వినియోగం కేవలం 1,255 యూనిట్లు కావడం గమనార్హం. అంటే దేశ సగటు కంటే.. తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 69.40 శాతం అధికం అన్నమాట. ఉద్యోగుల రెగ్యులరైజేషన్ దేశంలోనే ఏ రాష్ట్రం కూడా చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేసి.. వారిని ఆర్టిజన్లు అనే పేరుతో రెగ్యులరైజ్ చేశారు. ఇలా ట్రాన్స్‌కో, జెన్‌కో, రెండు డిస్కంలలో కలిపి మొత్తం 22,722 మందిని రెగ్యులరైజ్ చేశారు. ఇది దేశంలోని విద్యుత్తు రంగ చరిత్రలోనే రికార్డుగా చెప్పవచ్చు.పీక్ డిమాండ్.. గరిష్ఠ వినియోగం..రాష్ట్రం ఏర్పడిన సమయంలో 5,661 మెగావాట్లు (6.6.2014) గరిష్ఠ డిమాండ్ నమోదయ్యింది. అది కాస్తా 15,497 మెగావాట్లు (30.3.2023)కు చేరుకుంది. నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గరిష్ఠ డిమాండ్ నమోదయ్యింది కేవలం 13,162 మెగావాట్లు (23.3.2014) మాత్రమే. అంటే ఉమ్మడి రాష్ట్రం కంటే ఇప్పుడు తెలంగాణలోనే అత్యధిక విద్యుత్తు డిమాండ్ నమోదయ్యింది. అలాగే విద్యుత్తు వినియోగంలోనూ తెలంగాణ దూసుకెళ్తున్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు 128 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం (6.6.2014) జరగ్గా.. 14.3.2023 నాడు ఏకంగా 297.89 మిలియన్ యూనిట్ల విద్యుతు వినియోగం జరిగింది. ఇదీ ఒక రికార్డు.స్థాపిత సామర్థ్యం పెంపు.. రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్లే. ఈ తొమ్మిదేండ్లలో.. కేటీపీపీ నుంచి 600 మెగావాట్లు, 240 మెగావాట్లు లోయర్ జూరాల, 120 మెగావాట్లు పులిచింతల, 800 మెగావాట్లు కేటీపీఎస్ (స్టేజ్-7), 1080 మెగావాట్లు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, 1200 మెగావాట్లు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, 1000 మెగావాట్లు ఛత్తీస్‌గఢ్ నుంచి, 6106 మెగావాట్లు సౌర విద్యుత్తు, 128 మెగావాట్లు పవన విద్యుత్తుతో నేడు 19,464 మెగావాట్లకు (అక్టోబర్ 1, 2023 నాటికి) స్థాపిత సామర్థ్యం చేరుకుంది. మరో 8,485 మెగావాట్ల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. దామరచెర్లలోని 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రం ప్రతిష్టాత్మకం. ఎన్టీపీసీ రామగుండంలో 1600 మెగావాట్లు ఉన్నాయి.

# అన్ని వర్గాల చూపు బిఆర్ఎస్ వైపే

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు పుశ్వంత్‌రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్ 31 (సమ సమాజం):** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల చూపు పార్టీ వైపే ఉందని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద పద్మారావు నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ అనుగు పుశ్వంత్ రెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో ఃఖీూ పా ర్టీలో చేరారు. మంత్రి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలో ఉన్నంత కాలం అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని, మళ్లీ ఇప్పుడు మరొక్క చాన్స్ అంటూ వస్తున్నారని విమర్శించారు. జనం మోసకారి కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని చెప్పారు. అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఐఅఖీ నాయకత్వాన్ని, తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. తిరిగి అధికారంలోకి రావడం, హ్యాట్రిక్ సాధించడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ ఃఖీూ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, జనరల్ సెక్రెటరీ మహేందర్, నాయకులు ఏసూరి మహేష్, మినుముల సురేష్ తదితరులు ఉన్నారు. నిర్మల్‌లో మంత్రి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో చేరికలు నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారు. మంగళవారం సోన్ మండలం కద్తాల్ గ్రామానికి చెందిన యువసేన యూత్, రెబల్ స్టార్ యూత్, గరుడ యూత్, హల్ చల్ యూత్, శ్రీరామ్ యూత్, రెబల్ యూత్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీకి చెందిన మహిళలు100 మంది మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మామాడ మండలం పులిమగుడుగు గ్రామం, నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు గులాబీ జెండాకు జై కొట్టారు. వీరందరికీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యమల పరిష్కారమే ప్రధాన ఎజెండగా పని చేస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో ఎలాంటి కుట్రలు చేస్తున్నాయో ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయుడు సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాగం జనార్దన్‌రెడ్డి మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగం మద్దతుదారులు కూడా భారీ సంఖ్యలో కారెక్కారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాగం జనార్దన్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. వైఎస్ హయాంలో ఓబులాపురం మైనింగ్ కుంభకోణంపై పోరాటం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. బీజేపీలో కొంతకాలం పనిచేశారు. తరువాత 'తెలంగాణ నగారా' పార్టీని స్థాపించారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు.

# ఇంకా సాక్షాలు కావాలా రాహుల్
## మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 31 (సమ సమాజం):** దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. దాడికి పాల్పడింది కాంగ్రెస్ కార్యకర్త అని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ.. దానిని కప్పిపుచుకునేందుకు నకిలీ ఫొటోలు, వీడియోలతో మభ్యపెట్టేందుకు ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రభాకర్‌రెడ్డిపై దాడిచేసింది కాంగ్రెస్ గూండానే అంటూ.. ఆ పార్టీ కండువాతో ఉన్న నిందితుడి ఫొటోలను ఆయన పోస్ట్ చేశారు. ఇంకా ఆధారాలు కావాలా అని పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

# తెలంగాణ మోడల్‌పై కీలక వ్యాఖ్యలు

**తెలంగాణ అభివృద్ధిని వివరించిన ఎంఎల్ఎ కవిత**

**తక్కువ సమయంలో తెలంగాణలో ఎనలేని అభివృద్ధి**

**ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో 'ఎక్స్‌ప్లోరింగ్ ఇన్‌క్లూసివ్ డెవలప్‌మెంట్-ది తెలంగాణ మాడల్' అనే అంశంపై కవిత కీలకోపన్యాసం**



**హైదరాబాద్, అక్టోబర్ 31 (సమ సమాజం):** భారత దేశానికి తెలంగాణ అభివృద్ధి మోడల్ దిక్సూచి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అతి తక్కువ సమయంలో తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని, సమ్మిళిత, సమగ్ర అభివృద్ధి సాధించిందని వివరించారు. పరిపాలనలో మానవీయ కోణాన్ని సీఎం కేసీఆర్ ఆవిష్కరిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిని అభినవ చాణక్యగా అభివర్ణించారు. బ్రిటన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో 'ఎక్స్‌ప్లోరింగ్ ఇన్‌క్లూసివ్ డెవలప్‌మెంట్-ది తెలంగాణ మాడల్' అనే అంశంపై కవిత కీలకోపన్యాసం చేశారు. అహింసా మార్గంలో తెలంగాణను సాధించిన గాంధీ.. సీఎం కేసీఆర్ అని స్పష్టం చేశారు. ఒకప్పుడు బీడువారిన భూములను పచ్చని పంటపొలాలుగా తీర్చిదిద్ది దేశానికి స్ఫూర్తినిచ్చారన్నారు. ప్రకృతి ఇచ్చిన వనరులను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ ముందుందని అన్నారు. తెలంగాణ శాంతిసామరస్యానికి ప్రతీక అని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని గుర్తు చేశారు. తెలంగాణ మోడల్ అంటే ఆర్థిక గణాంకాలు కాదని.. అది మారిన తెలంగాణ జీవన స్థితిగతులని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యం పాటిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ముందుకెళ్తోందని, అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపారని వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కేసీఆర్‌తో సఫలం అయ్యిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘ పోరాటం సాగిందని, చివరికి 2001లో కేసీఆర్ తెలంగాణ పోరాటాన్ని ప్రారంభించారని తెలిపారు. దాంతో 2004లో అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అంశాన్ని కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో చేర్చిందని గుర్తుచేశారు. ఆ తర్వాత కేసీఆర్ ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో 2009లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, చివరికి 2014లో ప్రత్యేక రాష్ట్రం సాకారమయ్యిందని చెప్పారు. అయితే, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలోని 10 జిల్లాల్లో 9 వెనుకబడి ఉండేవని, రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉండేదని ప్రస్తావించారు. 2700 మెగావాట్ల విద్యుత్తు కొరత ఉండేదని, విద్యుత్తు లేక పరిశ్రమలను వారంలో రెండు రోజులపాటు మూసివేసేవారని, తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సమూలమైన సంస్కరణల ద్వారా పూర్తిగా ఆ పరిస్థితులను మార్చివేశారని స్పష్టం చేశారు. విద్యుత్ మిగులు సాధించామని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రెండో స్థానానికి చేరిందన్నారు. 2014-15 నుంచి 2022-23 మధ్యకాలంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 118.2 శాతం పెరగగా?. తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 155.7 శాతం పెరిగిందని తెలిపారు. అంటే జాతీయ సగటుకు మించి తెలంగాణ పయనిస్తోందని చెప్పారు. జీఎస్‌డీపీలో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు అయ్యే సమయానికి రూ.112162 ఉన్న తలసరి ఆదాయం 2022-23 నాటికి రూ.3,14,732కి పెరిగిందని, తలసరి ఆదాయం పెరుగుదలలో ఇతర రాష్ట్రాలకు మించి దూసుకెళ్తోందని, అందరికీ సమాన సందప విధానాన్ని సీఎం కేసీఆర్ అవలంభిస్తున్నారన్నది అర్థమవుతోందని వివరించారు. ఎన్ఎఫ్ హెచ్ఎస్ 2019-21 ప్రకారం సమాన ఆదాయ పంపిణీలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని చెప్పారు. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు నెగెటివ్ వృద్ధిలో ఉన్న తెలంగాణ 2022-23 నాటికి 15.7 శాతం వృద్ధి సాధించిందని వెల్లడించారు. చివరి గింజ వరకు ప్రభుత్వం పంటను కొనుగోలు చేస్తోందని, రైతు బంధు పేరిట ఏటా ఎకరానికి రూ. 10 వేల చొప్పున ఇప్పటి వరకు 65 లక్షల మంది రైతులకు రూ.72,815 కోట్లు అందించామని చెప్పారు. ఈ చర్య వల్ల రైతులు ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు చేసే పరిస్థితి పోయిందని అన్నారు. ఎక్కడా లేనివిధంగా రైతులకు ఉచితంగా సాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని, రైతాంగానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నమని వివరించారు. తెలంగాణ వ్యవసాయం పండుగలా మారిందని స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా భూరికార్డులను కంప్యూటరీకరణ చేపట్టి విప్లవాత్మక మార్పుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. 99 శాతం భూరికార్డులు భద్రంగా ఉన్నాయని తద్వారా అవసరమైన రుణాలను కూడా బ్యాంకులు ఇస్తున్నాయని చెప్పారు. మిషన్ కాకతీయ కింద చెరువులు మరమ్మత్తు చేసుకోవడం వల్ల ఇవాళ రాష్ట్రంలో చెరువులు నిండుకుండాలా ఉన్నాయని, దానితో భూగర్భజలాలు పెరగడమే కాకుండా మత్స్య సంపద పెరిగిందని వివరించారు. రికార్డుస్థాయిలో మూడున్నరేళ్ల కాలంలోనే ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని పునరుద్ఘాటించారు. ఆ ప్రాజెక్టు వల్ల రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారు. 2004-2014 మధ్యకాలంలో అప్పటి ప్రభుత్వాలు వ్యవసాయానికి రూ.7,994 కోట్లు ఖర్చు చేస్తే గత తొమ్మిదిన్నరేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1,91,612 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బలమైన విధానాలు రూపొందించడం వల్ల ఇవన్నీ సాధ్యమయ్యాయన్నారు. సాగు విస్తీర్ణం 1.31 లక్షల ఎకరాల నుంచి 2 కోట్లకుపైగా ఎకరాలకు పెరిగిందని, ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో ఉన్నామని వివరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే మరో 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని అన్నారు.

# పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఊరట



**సంగారెడ్డి, అక్టోబర్ 31 (సమ సమాజం):** సుప్రీంకోర్టులో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది. ఆయనపై దాఖలైన కేసును మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పును వెంటనే సవాల్ చేయకుండా ఆలస్యం చేశారని సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ విచారణను జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో సుప్రీం కోర్టులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది. సుప్రీంకోర్టులో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది. ఆయనపై దాఖలైన కేసును మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పును వెంటనే సవాల్ చేయకుండా ఆలస్యం చేశారని సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ విచారణను జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో సుప్రీం కోర్టులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది.

# ఈ సంతోషం అందరిదీ నారా భువనేశ్వరి



**విజయనగరం, అక్టోబర్ 31 (సమ సమాజం):** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు అవడంపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు బెయిల్ రావడంపై తానే కాదు ప్రజలందరూ సంతోషిస్తున్నారన్నారు. నేడు జనం గెలిచారని.. ఈ సంతోషం అందరిది అని అన్నారు. చంద్రబాబు క్షేమంగా జైలు నుంచి రావాలని ప్రార్థించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రైలు దుర్ఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు. కాగా.. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత రాజమండ్రికి వచ్చిన భువనేశ్వరి గత 53 రోజులుగా అక్కడే ఉన్నారు. చంద్రబాబు విడుదల కోరుతూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే చంద్రబాబు పట్ల ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. పలు మార్లు రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. భువనేశ్వరికి పలువురు నేతలు మద్దతు తెలుపుతూ పరామర్శించారు.

# భర్త సస్పెండ్‌తో భార్య రాజీనామా



**కామారెడ్డి,అక్టోబర్ 31 (సమ సమాజం):** ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డిలో బీఆర్ఎస్ షాక్ తగిలింది. కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశారు. సోమవారం ఆమె భర్త చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుండి అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇందు ప్రియ కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పేసింది. రాజీనామాను పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్‌కు అందజేశారు. బీఆర్ఎస్‌కు టాటా చెప్పిన ఇందు ప్రియ, ఆమె భర్త చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దంపతులు ఇందుప్రియ, చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ వంశీ, పలువురు యువకులు హస్తం కండువా కప్పుకున్నారు.

బుధ వారం, 01. 11. 2023
www.samasamajam.in
సమ సమాజం



# దుబాయ్‌లో ఉద్యోగం వదలి వ్యవసాయం చేస్తూ

## సిఎం కృషికి ఇంతకంటే నిదర్శనం ఏమిటి?

**సిరిసిల్ల, అక్టోబర్ 31 (సమ సమాజం):** సిరిసిల్ల నియోజకవర్గం చిప్పలపల్లికి చెందిన వీరవేని శ్రీకాంత్‌కు పదెకరాల భూమి ఉన్నది. ఎన్ని బోర్లు వేసినా ఫలితం శూన్యం. మరోవైపు కరెంట్ కోతలు, కరువు కోరలు వెరసి గల్ఫ్‌కు రెక్కలు కట్టాయి. నూనుగు మీసాల ప్రాయంలోనే బతుకు దెరువు లెంకుకొంటూ చిప్పలపల్లి టు దుబాయ్‌కి ఖండాలు దాటాడు శ్రీకాంత్. ఎడారి దేశంలో 2005 నుంచి 2011 వరకు డ్రైవింగ్‌లో కుదిరాడు. ఆరేండ్లకు తిరిగి ఊరొచ్చినా సాగు అనుకూలత కానరాక వచ్చిన తొవ్వలోనే తిరిగి వెళ్లాడు. మరో ఐదేండ్లు అక్కడే డ్రైవర్‌గా చేశాడు. మామూలుగా అయితే విదేశాలకు వెళ్లిన వాళ్లెవరైనా నాలుగు రాళ్లు పోగేసుకొని ఇల్లు చేరుతారు. పాపం శ్రీకాంత్ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పైసాపైసా కూడబెట్టిన రెకల కష్టం రూ.18 లక్షలు అకడ ఆర్థిక లావాదేవీల్లో మోసపోయి కోల్పోయాడు. అతడు 2016లో తిరిగి మాతృభూమికి వచ్చేసరికి తెలంగాణలో పరాయి పాలన అంతమైంది. సీఎం కేసీఆర్ సర్కారు ఎవుసానికి పెద్ద ఎత్తున మద్దతుగా నిలుస్తున్న తొలి రోజులు కావడం, గల్ఫ్‌లో ఉన్నప్పుడే పండ్ల తోటల పెంపకం గురించి దోస్తులతో చర్చించడం, ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్ సాగు ఆసక్తి రేపడం శ్రీకాంత్ జీవితాన్ని మలుపు తిప్పింది. చిప్పలపల్లికి ఉత్తచేతులతో చేరిన కొద్దికాలానికే కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, ఉచిత విద్యుత్ వంటి రైతాంగ పథకాలు భవిష్యత్తుపై ఆశలు పెంచాయి. ఉపాధి జీవితాన్ని కొత్తగా జీరో నుంచి మొదలుపెట్టాడు. రైతుబంధు సొమ్మును ఒడుపుగా కాపాడుకొని సేద్యానికి పెట్టుబడిగా వినియోగించుకుని అద్భుతమైన పథకానికి సార్థకత చేకూర్చాడు. మరోవైపు మల్లన్నసాగర్ నీటితో చుట్టుముట్టు చెరువులు, కుంటలను నడినెత్తి ఎండల్లోనూ నింపడంతో భూగర్భజలాలు ఊపిరి అందుకున్నాయి. ఊహించని రీతిలో పడావు పడిన బోరు బావిలో నీరు ఉబికి రావడంతో యువ రైతు కుటుంబం ఆనందంతో ఉబ్బి తబ్బిబయ్యింది. గంభీరావుపేట అంగడిలో డ్రాగన్ ఫ్రూట్ విక్రయిస్తున్న రైతు శ్రీకాంత్ తండ్రి బాలయ్య ఈ క్రమంలో దుబాయిలో బీజం పడిన డ్రాగన్ ఫ్రూట్‌ను అర బిగడు (అర ఎకరం) పరిమిత విస్తీర్ణంలో గత ఫిబ్రవరిలో పంట వేశారు తండ్రీకొడుకులు బాలయ్య, శ్రీకాంత్. ఏపీ నుంచి 3 వేల తైవాన్ పింక్ రకం తెచ్చి నాటి పంటసాగులో జాగ్రత్తలు తీసుకున్నారు. పకడ్బందీ డ్రిప్ సిస్టం ఏర్పాటు చేశారు. ఇప్పుడిప్పుడే డ్రాగన్ ఫ్రూట్ పంట చేతికొస్తున్నది. ఒక్కసారి పెట్టుబడి రూ.4 లక్షలు పెడితే ఇప్పుడు రూ. వేలల్లో ఆదాయం షురువైంది. మరోవైపు ఎకరం బావులో 'తెలంగాణ యాపిల్'గా పిలుచుకునే గంగరేనిపండు తోట ఎదుగు దశలో ఉన్నది. సిరిసిల్ల నియోజకవర్గంలోని అంగళ్లలో తండ్రీ కొడుకులు బాలయ్య, శ్రీకాంత్‌లు డ్రాగన్ ఫ్రూట్‌ను అమ్ముతుండడం తోటి రైతులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ఊరి రైతులు, ఇరుగు పొరుగు గ్రామాల కర్షకులు పంట సంగతులను శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు వ్యవసాయరంగానికి వెన్నెముకగా నిలుస్తుందనడానికి శ్రీకాంత్ సూపర్ విజయం ఒక నిదర్శనమని సిరిసిల్ల ప్రాంత రైతు నాయకుడు గాడిచెర్ల దేవయ్య అన్నారు. తండ్రీకొడుకుల సేద్యానికి రైతుబంధు, ఉచిత కరెంటు, భూగర్భ జలాలు వంటి బీఆర్ఎస్ సరారు ప్రయత్నాలు ఊతమయ్యాయని పేర్కొన్నారు.

# ప్రచారంలో తామే ముందు



(మొదటి పేజి తరువాయి) మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. కానీ వివేక్ బీజేపీలో ఉంటారని స్పష్టం చేశారు. మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి చక్కటి మ్యానిఫెస్టో ఇచ్చారన్నారు. ఆరు నెలలుగా వివేక్‌పై ప్రచారం జరుగుతూనే ఉందని.. వారు ఖండిస్తూనే ఉన్నారని తెలిపారు. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ఎందుకు మాట మార్చారో ఆయన్నే అడగాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విదేశాల నుంచి రాగానే .. ఎక్కడెక్కడ పోటీ అనేది స్పష్టత వస్తుందని తెలిపారు. తెలంగాణలో జనసేనతో పొత్తు ఉంటుందని మరోసారి చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ నేతృత్వంలో బీజేపీని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. మూడోసారి మోడీ పీఎం కాకుండా ఈ పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లల్లో చీలిక తెచ్చేందుకు కాంగ్రెస్‌ను బీఆర్ఎస్‌ను పావుగా వాడుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల డీఎన్ఏ ఒక్కటే అన్నారు. కుటుంబ వారసత్వ రాజకీయాలకు పర్యాయ పదాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి గేమ్ ఆడుతున్నాయన్నారు. బీజేపీని బూచిగా చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అని అన్నారు. మతోన్మాద ఎంఐఎంకు పాలు పోయొద్దన్నారు. కాంగ్రెస్ కరెంట్ హామీలు ప్రజలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ 6 గ్యారంటీ లను చూసి మోసపోవద్దని సూచించారు. పదేళ్ల యూపీఏ పాలనలో భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు తెస్తోందని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.

# సర్క్యులర్‌లో ఆర్‌బీఐ తెలిపింది

(మొదటి పేజి తరువాయి) ఇంతలోనే ఉల్లి ధరలు మళ్లీ ఆకాశం వంక చూస్తున్నాయి. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉల్లి ధరల సెగకు గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదు. 2010లో ఉల్లి ధరలు బాగా పెరిగాయి. దీంతో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఎగుమతులను నిలిపేసి దిగుమతి సుంకాలను తగ్గించింది. అయినప్పటికీ చిల్లర వ్యాపారులు ఉల్లి ధరలను పెంచి విక్రయించారు. మూడు సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు ఈ విషయాన్ని మరచిపోలేదు. 2013 ఆగస్టులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. దేశంలో స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తొలి కాంగ్రెసేతర జనతా పార్టీ ప్రభుత్వం కూడా ఉల్లి ధరల ధాటికి 1980 సార్వత్రిక ఎన్నికల్లో పతనమైంది. అందుకే ఇప్పుడు ఉల్లి ఘాటు పెరగటంతో కమలదళాన్ని కలవరపడుతోంది. దేశంలో సగటు ఉల్లి చిల్లర ధరలు ఏకంగా 57 శాతం పెరగడంతో రిటైల్ మార్కెట్లలో కిలో ఉల్లిని పాతిక రూపాయలకు విక్రయించాలని కేంద్రం గత శుక్రవారం నిర్ణయించింది. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం దేశంలో సగటున కిలో ఉల్లి ధర రూ.47కి చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో ఉల్లి ధర రూ.30 పలికింది. దేశ రాజధానిలో గత వారం ఉల్లిని రూ.40కి విక్రయించారు. అయితే ఈ పరిస్థితిని ప్రభుత్వం ముందే ఊహించి ఆగస్టు నుంచి ఉల్లిని కొనుగోలు చేసి నిల్వ చేసింది. ధరలు మరింత పెరగకుండా ఇప్పుడు రిటైల్ మార్కెట్లలో వినియోగదారులకు తక్కువ ధరకే వాటిని అందుబాటులో ఉంచినట్టు ప్రభుత్వం తెలిపింది. ఆగస్టు మధ్య నుంచి 1.7 లక్షల టన్నుల ఉల్లిని 22 రాష్ట్రాలలోని వేర్వేరు ప్రాంతాలలో నిల్వ చేసి ఉంచారు. ఆ నిల్వలను రిటైల్ మార్కెట్లలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి సహకార సంస్థలు, వాహనాల ద్వారా కిలో రూ.25కి సబ్సిడీ రేటుపై వినియోగదారులకు అందజేస్తున్నారు. రాజధాని ఢిల్లీలో కూడా సబ్సిడీ రేటుపై ఉల్లిని విక్రయిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు ఆలస్యమైంది. దీంతో పంట ఆలస్యంగా చేతికి వచ్చింది. ఖరీఫ్ పంట ఇప్పటికే మార్కెట్‌కు చేరాల్సి ఉండగా ఇంకా రాలేదు. మరోవైపు నిల్వ చేసిన రబీ ఉల్లి నిల్వలు ఖాళీ అవుతున్నాయి. దీంతో సరఫరా పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఫలితంగా అటు హోల్‌సేల్ మార్కెట్‌లోనూ, ఇటు రిటైల్ మార్కెట్‌లోనూ ఉల్లి ధరలు పెరిగాయి. ఈ సంవత్సరం ఉల్లిని రెట్టింపు పరిమాణంలో నిల్వ చేశామని, దీనివల్ల దేశీయంగా ఉల్లి లభ్యత పెరిగి రాబోయే రోజుల్లో ధరలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ ద్వారా వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐదు లక్షల టన్నుల ఉల్లిని నిల్వ చేసింది. రాబోయే రోజుల్లో మరో రెండు లక్షల టన్నులు సేకరించాలని భావిస్తోంది.


# పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసులు



(మొదటి పేజి తరువాయి) కనిపించడం లేదా ? బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు 4 + 4 సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించిన అడిషనల్ డీజీపీ, ప్రతిపక్ష ఎమ్మెల్యే అభ్యర్థులకు సెక్యూరిటీని ఎందుకు కల్పించడం లేదు. ప్రతిపక్షాలపై దాడులు చేయాలని ఎదుటి వారికి చెబుతున్నారా ?మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్న సమయంలో దుబ్బాకలో బీఆర్ఎస్ కార్యకర్తలు గుంపులు గుంపులుగా తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు. దుబ్బాక బంద్‌పై పోలీసుల రియాక్షన్ కోసం సాయంత్రం వరకు ఎదురు చూస్తాం. పోలీసులు స్పందించకుంటే దుబ్బాక పరిణామాలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. పోలీసులు పూర్తిగా ఏకపక్షంగా ప్రమోషన్ల కోసం, పైరవీల కోసం పాకులాడుతూ ప్రతిపక్ష ఎమ్మెల్యే అభ్యర్థులపై వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు" అని రఘునందన్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్వాతంత్ర్యానంతర సమస్యలపై ప్రత్యేక దృష్టి

## ఉక్కుసంకల్పంతో పరిష్కరించిన పటేల్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (సమ సమాజం):** స్వాతంత్ర అనంతరం దేశంలో ఏర్పడ్డ అనిశ్చితిని, అనైక్యతను తన చతురతతో తొలగించిన ధీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్.'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31. స్వాతంత్ర భారత భారత తొలి ఉప ప్రధాని, హోమ్ మంత్రిగా యాన చేసిన సేవలు చిరస్మరనీయం. బర్డోలీ వీరుడుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ .అనేక సమస్యలు పరిష్కరించారు. తొలి నుంచి విభజించు పాలించు విధానాన్ని అవలంభించిన ఆంగ్లేయులు మత ప్రాతిపదికన అఖండ భారతావనిని రెండు ముక్కలుగా చేశారు. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టారు. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్‌లో విలీనం కావచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు.మీరు భారత్‌లో లేదా... పాకిస్థాన్‌లో విలీనం కావచ్చే లేదంటే మీకు మీరు సొంతంగా రాజ్యాలు ఏలుకోవచ్చు' అనే స్వేచ్ఛను ఇచ్చారు. దీంతో సంస్థానాధీశులకు ఎక్కడలేని శక్తివచ్చింది. ఎవరికివారు జెండా ఎగరేయడం మొదలుపెట్టారు. అన్నింటికీ మించి హైదరాబాద్, జూనాగఢ్, కశ్మీర్ లాంటి కీలక సంస్థానాలపై పాకిస్థాన్ కన్నేసింది. ఒకవేళ అవి పాక్‌లో కలిసిపోతే నిత్యం అశాంతి, అస్థిరత, ఘర్షణేలే. ఒకే ఇల్లులా ఉండాల్సిన దేశంలో ఇన్ని వేరు కుంపట్ల మంటలు భరించాలా? ఇలా కుదరదు.. పిల్ల రాజ్యాలన్నింటి తల్లి భారతి ఒడిలో చేర్చాలి... దేశమంతా ఒక్కటిగా ఉండాలి.. ఇందుకు ఉక్కు సంకల్పం కావాలి.. అలా సంస్థానాలను దేశంలో విలీనం చేసే బాధ్యతను 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వీకరించారు. దీనికోసం ప్రత్యేకంగా కేంద్రంల 'రాష్ట్రాల శాఖ' ఏర్పాటైంది.ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్‌గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు వీలినంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది.

# కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతావా?



(మొదటి పేజి తరువాయి) ఇచ్చే నాయకులను నమ్మవద్దు. షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికే భయపడుతున్నడు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కామారెడ్డి నుండి పోటీ చేయాలి. కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా' అని మంత్రి ప్రశ్నించారు. 'మాచారెడ్డి మండలం ఉద్యమాల గడ్డ. గత ప్రభుత్వాలు బాగా పని చేసి ఉంటే ఇప్పుడు ఇంత గోస ఉండేది కాదు. 11 దఫాలు 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు సాయం అందించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త. ఇప్పుడు 24 గంటల కరెంట్. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్ తెలంగాణకు వచ్చి తమ రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇస్తున్నమని అన్నడు. అది చూసి మన రైతులు ముక్కున వెలేసుకున్నరు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మళ్ళీ చీకటి రోజుల్లోకి వెళ్తాం. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలి' అని మంత్రి కేటీఆర్ సూచించారు. 'మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేల చొప్పున అర్హులైన ఆడబిడ్డలకు ఇస్తాం. కేసీఆర్ భీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తాం. ఇప్పుడు తెలంగాణలో 3.5 కోట్ల టన్నుల వరి ధాన్యం పండిచే స్థాయికి ఎదిగాం. దేశంలో వరి ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో ఉన్న మనం ఇప్పుడు మొదటి స్థానానికి చేరాం. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం ఇస్తాం. మన రాష్ట్రంలో మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకూ కేసీఆర్ పథకాలు ఉన్నాయి' అని మంత్రి చెప్పారు. 'తెలంగాణలో హనుమంతుని గుడిలేని ఊరు లేదు. కేసీఆర్ పథకం లేని కుటుంబం లేదు. కార్యకర్తలే కథానాయకుల్లా మారి ప్రజలు ఓట్లు వేసే విధంగా ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడరాని భారీ మెజారిటీ కామారెడ్డి నుంచి రావాలే. 30 రోజులు కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయండి. కామారెడ్డిని సిరిసిల్ల కంటే ఎక్కువ చూసుకుంటా' అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, ఫుడ్స్ కార్పోషన్ మాజీ చైర్మన్ తిర్మల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీజేపి, బీఆర్ఎస్ వైఎస్సార్సీపీ మూడు పార్టీలు ఒక్కటే : నారాయణ



(మొదటి పేజి తరువాయి) కారణాలతో నాలుగు వారాలు బెయిల్ ఇవ్వడం మంచిదేనన్నారు. కేసుల మీద కేసులు పెట్టి చంద్రబాబుపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని జగన్ ప్రభుత్వం పై మండిపడ్డారు. జైల్లో ఉండాల్సిన వాళ్లు బయట ఉన్నారని.. బయట ఉండాల్సిన వారు జైల్లో ఉన్నారని అన్నారు. లిక్కర్ కేసులో జైల్లో ఉండాల్సిన వాళ్ళు బయట ఉన్నారని, బీజేపీ, బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ లిక్కర్ కేసులో కుమ్మక్కయ్యాయని నారాయణ విమర్శించారు. గతంలో మనీష్ సిసోడియాను అరెస్టు చేసి జైల్లో పెట్టారని.. ఇప్పుడు కేజ్రీవాల్‌ను టార్గెట్‌గా చేసి ముందుకు వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు తీవ్రమైన నేరాలు చేయలేదని, ఇన్ని రోజులు జైల్లో పెట్టడం సరికాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముందు రూ. 300 కోట్లు అన్నారు.. ఇప్పుడు రూ. 17 కోట్లకు వచ్చిందన్నారు. వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడి 13, 14 కేసులో ఉండి జైల్లో ఉండాల్సిన వాళ్ళు బయట ఉన్నారని, చంద్రబాబు, కేజ్రీవాల్‌పైన రాజకీయ కక్ష సాధింపుతోనే చర్యలు ఉంటున్నాయని నారాయణ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఎన్నికల్లో పొత్తులు సీట్ల సర్దుబాటుపై ఏఐసీసీ నాయకత్వం తమతో మాట్లాడిందని, ఏఐసీసీ నేతల సమక్షంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫోన్ చేశారని నారాయణ తెలిపారు. తాము అడిగిన బెల్లంపల్లికి బదులు చెన్నూరు ఇస్తామని చెప్పారని, అలాగే మల్లికార్జున ఖర్గే ఆఫీస్ నుంచి ఫోన్ చేసి అధికారికంగా కొత్తగూడెం చెన్నూర్ అని చెప్పారని.. అయితే తమకు ఇవ్వమని ఇప్పటి వరకు ఎక్కడ చెప్పలేదని నారాయణ పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యంలో దాడులు తగదు



(మొదటి పేజి తరువాయి) ప్రభాకర్ రెడ్డి మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చిన్న పేగుకు నాలుగు చోట్ల గాయం కావడంతో తొలగించారని తెలిపారు. రాజకీయాలను అపహాస్యం చేసేలా విపక్షాల తీరు ఉన్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్‌కు పనితనం తప్ప.. పగతనం లేదన్నారు. బీఆర్ఎస్ మొదటి నుంచి ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టి అల్లర్లు చేయాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాజకీయాల్లో దాడులకు తావులేదని చెప్పారు. నేతలపై దాడులను తెలంగాణ సమాజం హర్షించదని తెలిపారు. ప్రభాకర్ రెడ్డి ఘటనపై విచారణ జరుగుతున్నదని, దాడి వెనుక ఉన్న కుట్రను పోలీసులు తేల్చుతారని చెప్పారు.

# బిఆర్ఎస్‌ను కలవరపెడుతున్న కాంగ్రెస్




(మొదటి పేజి తరువాయి) **హైదరాబాద్, అక్టోబర్ 31 (సమ సమాజం):** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న కొద్దీ..బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ భయం పట్టుకుంది. ఇప్పటి వరకు జరిగిన ప్రచారాలన్నీ చూస్తే కాంగ్రెస్ టార్గెట్‌గా కనిపిస్తోంది. గత ఎన్నికలకు భిన్నంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఇతర నేతల ప్రచారాలు సాగుతున్నాయి. తమ ప్రధాన శత్రువు కాంగ్రెస్ అన్నది తేలిపోయింది. దీనికితోడు కర్నాటకలో పార్టీ విజయం కూడా బిఆర్ఎస్‌ను వెన్నాడుతోంది. అందుకే కర్నాటకలో ఎన్నికల హామీలు అమలు కావడం లేదన్న వాదనను తెరపైకి తేవడం, అక్కడి కొందరు రైతులను రప్పించి ఇక్కడ ధర్నాలు, ఆందోళనలు చేయించడంతో చూస్తే...బిఆర్ఎస్‌లో స్పష్టమైన భయం కనిపిస్తోంది. దీనికితోడు కాంగ్రెస్‌లో అసంతృప్తులను పట్టుకుంటున్నారు. టిక్కెట్ రాని వారిని వెంటనే లాక్కునే యత్నంలో రంగంలోకి దిగుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య, నాగం జనార్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు ఈ కోవలేకే వస్తారు. వీరి రాకతో కాంగ్రెస్ ఖేలత్ ఖతం అన్నట్లుగా మాట్లాడుతున్నారు. అయితే ఇక్కడికి వచ్చే వారంతా తాము ధృతరాష్ట్ర కౌగిలిలోకి చేరామని త్వరలోనే తెలుసుకుంటారు. ఇకపోతే గడిచిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 'సెంటిమెంట్' ప్రచారాస్త్రంగా అబ్ధిపొందింది. గత ఎన్నికల్లో చంద్రబాబు బొడ్లో కత్తిపెట్టుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేసింది. ఈసారి కూడా అలాంటి సెంటిమెంట్‌నే నమ్ముకుంటే లాభం లేదని గ్రహించిన బీఆర్ఎస్.. కొత్త వ్యూహాన్ని అనుసరిస్తోంది. బీజేపీ కూడా నిన్నమొన్నటి దాకా ప్రధాని మోదీ ఫొటో చూపి ఎన్నికల ప్రచారం చేసింది. ఇప్పుడది పెద్దగా వర్కవుట్ కాదన్న విషయాన్ని గ్రహించింది. తెలంగాణలో ఎక్కువగా ఉన్న బీసీ సామాజికవర్గాన్ని టార్గెట్‌గా చేసుకుంటోంది. తాము అధికారంలోకి వస్తే బీసీ నేతనే సీఎం చేస్తామంటూ సరికొత్త పల్లవిని అందుకుంది. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తిదాడి అంశం కూడా ఇప్పుడు భావోద్వేగ ప్రసంగా లకు వేదికవుతోంది. సీఎం కేసీఆర్ ఇప్పటికే ఈ అంశంపై భావోద్వేగ ప్రసంగం చేశారు. మాకు తిక్కరేగితే తడాఖా చూపిస్తాం అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ చేసిన ఈ దాడిని ఓటుతో తిప్పికొట్టా లంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా.. తమ పాలనలో రాష్ట్రంలో ఏనాడూ కరువు గానీ, కర్ఫ్యూగానీ లేవని చెబుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే ఆగమవుతారని హెచ్చరిస్తున్నారు. మేనిఫెస్టో లోని హామీల కంటే ఇతర అంశాలపైనే దృష్టి పెడుతోంది. బిఆర్ఎస్ అధికారం లోకి రాకపోతే రాష్ట్రం సర్వనాశనం తప్పదని, కరెంట్ కష్టాలు, ట్రాన్స్‌ఫార్మర్ల కాలుడు తప్పదని హెచ్చరిస్తోంది. జనం కష్టాలు రెట్టింపవుతాయని బెదిరిస్తున్నారు. అయితే అందుకు కాంగ్రెస్ కూడా దీటుగానే ప్రచారం చేస్తోంది. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. నియంతృత్వం పెరిగిపోతుందని, దోపిడీకి అడ్డూఅదుపూ ఉండదని , కాంగ్రెస్ పార్టీలు ప్రజల్ని హెచ్చరిస్తూ ప్రచారం చేస్తున్నది. ఆ పార్టీ అధికారంలోకి వస్తే.. ఆ నేతలు పగ్గాలు చేపడితే.. మీరు ఆగం అవుతారని ప్రజల్ని హెచ్చరిస్తోంది. ఇరు పార్టీలు ఓటర్లపై మానసికంగా ప్రభావం చూపే అంశాలను ప్రచారాస్త్రాలుగా వాడుకుంటున్నాయి. బీఆర్ఎస్ గత రెండు ఎన్నికల్లోనూ సెంటిమెంట్ ను ఆయుధంగా ప్రయోగించి, విజయఢంకా మోగించింది. 2014లో తెలంగాణ సెంటిమెంట్ ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. ఇక 2018లో కాంగ్రెస్, టీడీపీ పొత్తుతో మళ్లీ ఆంధ్రోళ్ల పెత్తనం వస్తుందంటూ సీఎం కేసీఆర్ ప్రజల్లో సెంటిమెంట్‌ను రగిలించారు. అది కూడా బాగానే పనిచేసింది. ఫలితంగా భారీ మెజారిటీతో బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. తాజా ఎన్నికల్లో సరికొత్త ఎత్తుగడను అనుసరిస్తోంది. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ ప్రసంగాలు ఆ కోవలోనే ఉంటున్నాయి. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకపోతే ఆగమైపోతామన్న భావనను ప్రజల్లో కల్పించేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్‌కు అధికారమిస్తే గోస పడతామన్న ఆందోళనను కలిగిస్తోంది. కరెంటు ఉండదని, రైతుబంధు, దళితబంధు లాంటివి బంద్ అవుతాయని, ధరణి రద్దవుతుందని పదేపదే ప్రస్తావిస్తున్నారు. సీఎం కేసీఆర్ సైతం బహిరంగ సభల్లో ఇలాంటి భావోద్వేగ ప్రసంగాలే ఎక్కువగా చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా తమ ఆరు గ్యారెంటీల కంటే బీఆర్ఎస్‌కు కౌంటర్‌గా ఇతర అంశాలనే ప్రచారం చేస్తోంది. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అవినీతికి హద్దుండదని, రాష్ట్రం మొత్తాన్ని కేసీఆర్ కుటుంబమే దోచేస్తుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ వైఖరిని కూడా కాంగ్రెస్ తన ప్రచారాస్త్రంగా వాడుకుంటోంది. కేసీఆర్ ఎవరికీ అందుబాటులో ఉండరని, తాను కలవాలనుకుంటే తప్ప.. ఇతరులకెవ్వరికీ ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వరన్న ప్రచారం ఉధృతం చేసింది. ఎన్నికల్లో ప్రచారానికి వస్తున్నారని, లేకుంటే అస్సలు కనిపించరని రేవంత్ అంటున్నారు. దీన్ని కూడా విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది అలాగే కేసీఆర్ మళ్లీ గెలిస్తే.. తెలంగాణకు ఎక్కువ హాని జరుగుతుందని, ప్రజలపై అప్పుల భారం పడుతుందన్న భావనను ఓటర్లలో కలిగేలా ప్రచారం చేస్తోంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కాకపోవడం, పేపర్ లీకేజీల వంటి అంశాలను కాంగ్రెస్ తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది.

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా గుహనాధన్ ప్రమాణ స్వీకారం




(మొదటి పేజి తరువాయి) ధీరజ్‌సింగ్ ఠాకుర్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం తర్వాత గవర్నర్, ప్రధాన న్యాయమూర్తి.. జస్టిస్ నరేందర్‌కు అభినందనలు తెలిపారు. హైకోర్టుకు చెందిన పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలపై పంజా

**అంతం చేసే క్రమంలో వ్యూహాలు ● బిజెపి తీరుతో పెరుగుతున్న అసంతృప్తి**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (సమ సమాజం):** బిజెపి అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాల కారణంగా దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ఎదురుతిరిగే పరిస్థితి వస్తోంది. ప్రాంతీయ పార్టీలను అణచివేసే వ్యూహాలకు బిజెపి బాగా పదను పెడుతోంది. బెదిరింపులతో లొంగదీసుకోవడం..లేదా కేసులతో వేధించడం చేస్తోంది. తాజాగా ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విషయంలో దీనిని గమనించవచ్చు. ఎన్ని కేసులు మోపినా పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీని, ఢిల్లీలో ఆప్‌ను తుదముట్టించడం సాధ్యం కాదని తేలింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిషా తో పాటు అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి ప్రతిబంధకంగా మారాయి. 2014లో జాతీయ స్థాయిలో మోదీ ప్రభంజనం వీచినప్పటికీ ప్రాంతీయ పార్టీలు ఆ ప్రభంజనాన్ని తట్టుకున్నాయి. రాజకీయ పోరాటంలో ప్రజల మధ్యకు వెళ్లి, తమ నిర్ణయాలు, పాలన ఆధారంగా ప్రజల తీర్పును కోరాల్సిన పార్టీలు కుత్సిత మార్గాల ద్వారా ఒకదాన్నొకటి హరించుకునే ప్రయత్నం చేస్తే తమను ఏదో ఒకరోజు తిమింగలమే కబళించే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు నడ్డా అన్న మాటలు అక్షరాలా రుజువవుతాయి. ఇవాళ బీజేపీ తనకు అండగా ఉన్నదని భావిస్తే అది రేపు 'ధృతరాష్ట్ర కౌగిలి'గా మారక తప్పదు. రానున్న రోజులు దేశంలోని బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీలకు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు పరీక్షా సమయమే. ఈ ప్రతికూల పరిస్థితిని అధిగమించేందుకు మరో కొద్ది నెలలు అవి ధైర్యంగా, సాహసంతో పోరాడక తప్పదు. ఈ పోరాటంలో తెలుగుదేశం పార్టీ అయినా, మరో పార్టీ అయినా ఒంటరి కాదు. మోదీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఢిల్లీ, బిహార్‌లలో బీజేపీ పరాజయం చెందింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో బీజేపీకి వచ్చిన ఓట్లు అసెంబ్లీ ఎన్నికల్లో 5 శాతం మేరకు తగ్గిపోయాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచినప్పటికీ ఆ తర్వాత జార్ఖండ్, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం స్పష్టంగా కనపడింది. బిహార్‌లో తొలుత రాష్ట్రీయ జనతాదళ్ కథ ముగిస్తే లాలూ ప్రసాద్ యాదవ్ తర్వాత ఆ పార్టీ అంతం అవుతుందని భావించారు. కానీ ఆయన తనయుడు ఇప్పుడు ముందుకు వచ్చారు. జనతాదళ్ (యు)తో పొత్తు ఏర్పర్చుకుని నితీశ్ కుమార్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతిపై ఉన్న కేసుల ఆధారంగా ఆ పార్టీని నిర్వీర్యపరిచింది. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి గత ఎన్నికల్లో కంటే 9.5 శాతం ఓట్లను కోల్పోయింది. బిఎస్‌పి మూలంగానే బీజేపీ, ఎస్‌పి కంటే 47 సీట్లు అధికంగా గెలిచేందుకు కారణమైంది. మహారాష్ట్రలో తొలుత ఎన్‌సిపిని చీల్చే ప్రయత్నం చేసిన బీజేపీ విఫలమైంది. తర్వాత శివసేనపై దృష్టి కేంద్రీకరించి, ఎన్‌సిపిని చీల్చడంలో సఫలమయింది. ఇందుకు ఈడీ, సిబిఐలు దోహదం చేశాయనడంలో సందేహం లేదు. ఎన్‌సిపి నేతల్లో అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్‌తో సహా అనేకమందిపై ఈడీ ఉచ్చు బిగించినందుకే వారు బీజేపీతో చేతులు కలిపారు. సంజయ్ రౌత్‌తో సహా ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన అనేక మందిపై ఆర్థిక నేరాలు దాఖలయ్యాయి. కర్ణాటకలో కూడా 2018లో జనతాదళ్ (ఎస్) నేతలపై ఆదాయ పన్ను కేసులు దాఖలు చేసి ఆ పార్టీని బలహీనపరిచే చర్యలు చేపట్టింది. అయితే ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడం బీజేపీకి సాధ్యం కాదని తరవాత తరవాత తేలుతూనే ఉంది. బిహార్‌లో నితీశ్ కుమార్ బిజెపి ప్రయత్నాలకు తన మహాకూటమి ద్వారా గండి కొట్టారు. మహారాష్ట్రలో ఎన్ని చేసినా ఎన్‌సిపి, శివసేన, కాంగ్రెస్‌ను పూర్తిగా దెబ్బతీయడం బీజేపీకి సాధ్యం కాకపోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి తెరమరుగు అయినా అఖిలేశ్ యాదవ్ బలపడుతూ వస్తున్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని అణచివేయాలని ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదు. ఎన్డీఏతో కలిసి ఉంటే అకాలీదళ్, శివసేన మాదిరి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం ఆయా పార్టీల్లో కనపడుతోంది. బీజేపీ కౌగిలి భరించలేని అన్నాడిఎంకే చివరిగా ఎన్డీఏ కూటమి నుంచి తప్పుకున్నట్లు ప్రకటిస్తే కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకోవడంతో బీజేపీ పట్ల తమిళనాడులో ఎంత వ్యతిరేకత ఉన్నదో స్పష్టమవుతోంది.

# అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టండి



(మొదటి పేజీ తరువాయి) ఎవరు ఎవరి కోసం పని చేస్తున్నారనే అంశంపై చర్చ జరపాలని కేసీఆర్ సూచించారు. ఈ విషయాన్ని అర్థం చేసుకుంటే ఈజీగా అర్థమవుతదని కేసీఆర్ తెలిపారు. దళిత బిడ్డలు అనాదిగా, యుగయుగాలుగా వివక్షకు, వెనుకబాటు తనానికి గురువతున్నారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు ఈ దుస్థితి. అణిచివేతకు గురవుతున్నారు. ఎందుకు ఉండాలి ఈఖర్మ. మన లాగా వారు పుట్టలేదా..? వారు సాటి మానవులు కాదా..? స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో కాంగ్రెస్ ఈ ఆలోచన చేసి ఉంటే దళిత సమాజం ఇన్ని బాధలు పడేది కాదు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దు.. ఇంకా ఎన్ని యుగాలు ఉండాలి దళితులు ఇలా. ఇవన్నీ ఆలోచించి దళితబంధు తీసుకొచ్చాం. గిరిజన బిడ్డలు మా తండాలో మా రాజ్యం కావాలని ఏండ్ల పాటు కొట్లాడారు. కానీ ఎవరూ చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చింది. ఎన్నికలు రాగానే గోల్ మాల్ చేయాలి. మందుసీసాలు సరఫరా చేయాలనేది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల పని. అది ప్రజాస్వామ్యం కాదని కేసీఆర్ పేర్కొన్నారు.

# ఖమ్మంలో బిఆర్ఎస్‌కు షాక్

**కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ ఎమ్మెల్యే జలగం**

**రాహుల్ సమక్షంలో పార్టీలో చేరే అవకాశం**



**ఖమ్మం, అక్టోబర్ 31 (సమ సమాజం):** కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు కారు దిగి చేయి అందుకొనున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. జలగం వెంకట్రావు చేరిక కోసం కేవీపీ రామచంద్రరావు మంతనాలు జరిపారు. జలగం వెంకట్రావు 2004లో సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం సత్తుపల్లి సీటు ఎస్సీలకు రిజర్వ్ కావడంతో ఖమ్మం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసి 2 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. తర్వాత టీఆర్ఎస్‌లో చేరి కొత్తగూడెం నుంచి పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నుంచి పోటీ చేసిన ఆయన ఒక్కరే విజయం సాధించారు. అయితే.. 2018లో టీఆర్ఎస్ నుంచి మళ్లీ అక్కడి నుంచే పోటీ చేయగా.. కాంగ్రెస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత వనమా గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ ఎన్నికల్లో వనమాకే టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ. దీంతో జలగం అసంతృప్తి తో ఉన్నారు. వనమా ఎన్నిక చెల్లదంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. ఇప్పటికే జలగానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇవ్వగా.. వనమా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ పార్టీ జలగం వెంకట్రావుకు కాంగ్రెస్ కొత్తగూడెం టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట ఈ సీటును సీపీఐకి ఇవ్వాలని కాంగ్రెస్ భావించింది. కానీ, పొత్తులు కుదరని పక్షంలో కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావును బరిలోకి దించాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఖమ్మంలో బలమైన బీఆర్ఎస్ నేతలంతా కాంగ్రె?స పార్టీలో చేరిపోయారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలువురు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో జలగం కూడా కాంగ్రెస్ లో చేరనుండటంతో ఆ పార్టీకి మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకిపెద్దగా బలం లేదు. 2014తో పాటు 2018లోనూ ఆ పార్టీకి ఒక్కొక్క సీటే లభించింది. అయితే అక్కడ ఇతర పార్టీల నుంచి చేరిన వారు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరిపోయేవారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ చేరిన వారికే టిక్కెట్లు ఇస్తోంది. దీంతో పార్టీ కోసం పని చేసిన వారు అసంతృప్తికి గురవుతున్నారు.

## సొంత నిధులతో వీధి దీపాలు, సీసీ కెమెరాలు అమర్చిన కేజిఆర్



**పటాన్ చెరు, అక్టోబర్ 31,(సమ సమాజం):** చీకటిగా ఉన్న ప్రాంతంలో మద్యం సేవించి ఘర్షణలకు దిగుతూ హత్యలు చేసుకుంటున్న బొల్లారం మున్సిపల్ గాంధీనగర్ కాలనీలో గత 10 రోజుల క్రితం దారుణంగా హత్యకు గురై 32 సంవత్సరాలు వయసున్న అజీమ్ చనిపోవడం జరిగింది. అక్కడ ఎలాంటి స్ట్రీట్ లైట్లు మరియు సీసీ కెమెరాలు లేకపోవడంతో నిత్యం కొంతమంది యువకులు వచ్చి మద్యం సేవిస్తూ గొడవలు చేసుకునేవారు. ఆ గొడవల క్రమంలో భాగంగా అజీమ్ అనే వ్యక్తి చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆ సంఘటన స్థలం దగ్గరికి వెళ్లి చూడగా అక్కడ అంతా చీకటిగా ఉండి, భయంకరంగా కనిపించడంతో. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా వీధి దీపాలు మరియు సిసి కెమెరాలను రూ.18 వేలు అతని సొంత నిధులతో ఏర్పాటు చేయించి,ఆ సీసీ కెమెరాలు చనిపోయిన వ్యక్తి అజీమ్ తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏ కుటుంబానికి మళ్లీ ఇలాంటి అన్యాయం జరగద్దని ముందు జాగ్రత్తగా అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ అలాగే సందీప్ కుమార్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు

# చంద్రబాబుకు బెయిల్ పై ప్రవాసాంధ్రులు సంతోషం

**వాషింగ్టన్ డీ.సీ లో గాంధీ విగ్రహానికి పూలమాలు**



**వాషింగ్టన్ డీసీ, అక్టోబర్ 31 (సమ సమాజం):** చంద్రబాబుకు బెయిల్ రావడంపై ప్రవాసాంధ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ డీ.సీ లోని భారత రాయబార కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలతో ఘన నివాళి అర్పించారు. 'నిజం గెలవాలి' అని మహాత్ముని సాక్షిగా నినదించారు. ఈ కార్యక్రమాన్ని భాను ప్రకాష్ మాగులూరి సమన్వయ పరిచారు.ఏనాటికైనా సత్యమే గెలుస్తుందని రుజువయ్యిందన్నారు. ప్రజలకు దూరం చూసే కుట్రలో భాగంగానే చంద్రబాబుపై అక్రమ కేసు నమోదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. న్యాయం చేయాల్సిన చోట జాప్యం జరగటం అన్యాయం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ పతనమవుతోందన్నారు. తెలుగువారి అభ్యున్నతి కోసం ఒక శ్రమ జీవి చేసిన చెదరని, చెరిగిపోని శతాబ్దపు సంతకం నారా చంద్రబాబు నాయుడని నినదించారు. తమ బిడ్డల భవిష్యత్తుకు ఆనాడు ఆయన చేసిన నిరంతర కృషి, తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, పట్టు వదలని సత్సంకల్పం ఫలితమే ఈనాడు అమెరికాలో తెలుగు జాతి శాశ్వత విజయకేతనం అన్నారు. కార్యక్రమంలో జానకిరామ్, రమేష్ గుత్తా, నెహ్రూ, భాను ఆకర్ష్ వలేటి, ఆచంట శ్రీకాంత్, రమేష్ అవిర్నేని, నరేష్, వినీల్, పెద్ది సాంబశివరావు, వీరనారాయణ, ప్రభు, దుర్గాప్రసాద్, బసవరావు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో ప్రశాంతంగా తెలంగాణ

**కర్ఫ్యూలు..మతకల్లోలాలు లేకుండా ప్రశాంతం**

**మిర్యాలగూడ సభలో సిఎం కెసిఆర్ వెల్లడి**



**మిర్యాలగూడ,అక్టోబర్ 31 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల నుంచి కర్ఫ్యూ లేదు.. మతకల్లోలం లేదు.. చీమ కూడా చిటుక్కుమనలేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. హిందూ, ముస్లింలందరూ కలిసి బ్రహ్మాండంగా ముందుకు వెళ్తున్నారని కేసీఆర్ తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో పదేండ్ల నుంచి కర్ఫ్యూ లేదు.. మతకల్లోలం లేదు.. శాంతియుతంగా రాష్ట్రం పురోగమిస్తుంది అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ దుర్మార్గులు మా ఎమ్మెల్యే అభ్యర్థి మీద కత్తులతో దాడి చేశారు. భగవంతుడి దయ వల్ల చావలేదు. తొందరగా ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ చేశాం కాబట్టి.. ప్రాణాలు కాపాడగలిగాం. మేం ఎన్నడూ అరాచకం చేయలేదు. పదేండ్లలో ఎవర్నీ ఇబ్బంది పెట్టలేదు. భగవంతుడు ఇచ్చిన శక్తితో ప్రజలకు మంచి చేశాం. దుర్మార్గాలు, దౌర్జన్యాలు, కుట్రలు, పగలు పట్టలేదు. ఆ రకంగా మేం వ్యవహారం చేయలేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. నేను చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకుని ముందకు పోవాలి అని కేసీఆర్ సూచించారు. మనకు కులం, మతం లేదు.. జాతి లేదు. ప్రజలందరూ మనవారే. తెలంగాణలో ఏ మూలన ఉన్న వ్యక్తి అయినా మన మనిషే. తెలంగాణలో ఎవరూ బాగుపడ్డా మనం బాగుపడ్డట్టే. ప్రతి వ్యక్తి ముఖం మీద చిరునవ్వు ఉండాలి. మతకల్లోలాలు లేవు. హిందూ, ముస్లిం కలిసి బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం. హైదరాబాద్‌లో గతంలో ప్రతి ఏడాది కత్తిపోట్లు, మతకల్లోలాలు, కర్ఫ్యూలే. కానీ గత పదేండ్లుగా చీమ చిటుక్కుమనలేదని కేసీఆర్ పేర్కొన్నారు.

# కెసిఆర్ రాకతో కామారెడ్డి దశ మారనుంది

**ఇక్కడి భూముల ధరలు అమాంతం పెరుగుతాయి**

**50కిలోమీటర్ల మేర అభివృద్ధి పరుగులు పెడుతుంది**

**సిఎం నియోజకవర్గం అంటే మజాకా ఏంటీ**

**కామారెడ్డి సభలో మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు**



**కామారెడ్డి, అక్టోబర్ 31 (సమ సమాజం):** ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గ మేలు కోసమే ఇక్కడి నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కామారెడ్డి సిఎం నియోజకవర్గం అయితే దీని రూపురేఖలే మారుతాయని అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పట్టుబట్టి మరి సీఎంను ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఒప్పించారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ఆగస్టు 21న సీఎం కేసీఆర్ ఒక ప్రకటన చేశారు. 114 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. వాటన్నింటిలో ఒక్క కామారెడ్డి నియోజకవర్గంపై మాత్రం ప్రజలు ప్రత్యేకమైన ఆసక్తి కనబర్చారు. ఎందుకంటే కామారెడ్డి నుంచి కేసీఆర్ బరిలో దిగనున్నట్టు తెలిపారు. కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికి కారణం ఎమ్మెల్యే గంప గోవర్ధన్. గంప గోవర్ధన్ కోరిక మేరకు సీఎం కామారెడ్డి నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. 'అన్నా మీ ఆశీర్వాదంతో నేను నియోజవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను. ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కల్పించాను. ఇక నాకు ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యం కాదు. నా నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందాలి. అది జరగాలంటే మీరు కామారెడ్డి నుంచి బరిలో దిగాలె' అని సీఎంను గంప గోవర్ధన్ కోరారు. సీఎం వద్దన్నా ఆయన వినిపించుకోలేదు. మళ్లీమళ్లీ వెంటపడ్డారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం అని ఒక్కసారి ముద్రపడితే ఇక కామారెడ్డి రూపు రేఖలే మారుతయన్నా అని బతిమాలారు. దాంతో సీఎం కామారెడ్డిలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నారు' అని చెప్పారు. 'నవంబర్ 9న సీఎం కేసీఆర్ కామారెడ్డిలో నామినేషన్ వేయనున్నారు. కాబట్టి 9వ తేదీనాడు కామారెడ్డి మొత్తం కదిలి రావాలి. కామారెడ్డి సత్తా ఏందో ఇక్కడ పోటీ చేస్తానంటున్న రేవంత్ రెడ్డికి చూపించాలి. తెగ బలిసిన కోడి చికెన్ షాపు ముందు తొడగొట్టినట్టు.. రేవంత్ రెడ్డి కామారెడ్డిలో కేసీఆర్ మీద పోటీ చేస్త అని వస్తున్నడు. ఎవరొచ్చినా ఏం చేసినా గులాబీ జెండాను గెలిపించడం కామారెడ్డి ప్రజలకు కొత్త కాదు. అట్లాంటి కామారెడ్డికి వచ్చి నేనోదో చేస్త అని రేవంత్ రెడ్డి అంటున్నడు. నాకు కామారెడ్డి అన్నలు, తమ్ముళ్ల, అక్కాచెల్లెళ్ల మీద సంపూర్ణ నమ్మకం ఉన్నది' అని మంత్రి తెలిపారు. కామారెడ్డి: ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అయిన తర్వాత కామారెడ్డిలో ఘననీయంగా అభివృద్ధి జరుగుతుందని, అప్పుడు ఇక్కడి భూముల ధరలు అమాంతం 20 నుంచి 30 రెట్లు పెరుగుతాయని మంత్రి కేటీఆర్ అన్నారు. కాబట్టి నియోజకవర్గంలో ఏ ఒక్కరూ గుంట భూమి ఉన్నా అమ్ముకోవద్దని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండలంలో పార్టీ శ్రేణులతో జరిగిన సభలో కార్యకర్తలు, నేతలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. సీఎం నియోజకవర్గం అయితే ఒక్క కామారెడ్డిలో మాత్రమే కాకుండా ఈ నియోజకవర్గం చుట్టుపక్కల 50 కిలోమీటర్ల దాకా భూముల విలువ పెరుగుతది. కామారెడ్డి చుట్టూ ఉన్న ఐదారు నియోజకవర్గాల దశ తిరుగుతది. కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నదే అందుకు. ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు. అంతేగాని ఆయనకు మరో ఉద్దేశం లేదు. కానీ, కేసీఆర్ కామారెడ్డికి వస్తే భూములు గుంజుకుంటడని ఒకడంటున్నడు. వాడు దివానా గాడా..? మంచోడా..? అర్థం కావడం లేదు. కేసీఆర్ భూములు గుంజుకుంటడా..? ప్రజల భూములు గుంజుకోవాల్సిన ఖర్మ ఆయనకేం పట్టింది..? దోమకొండ మండలం పోసాన్‌పల్లిలో మా నాయనమ్మ వాళ్లకు ఆనాడే 100ల ఎకరాల భూమి ఉండే. ఆయన భూములు ఎందుకు గుంజుకుంటడు..? ఆ మాట అనేటోనికి ఏమన్నా బుద్ధి ఉన్నదా..? నేను ఒక్కటే మాట చెప్తున్నా. కేసీఆర్ ఇక్కడికి వస్తే మీకు ఏ అభివృద్ధి పని కావాలన్నా వేగంగా జరుగుతది. సీఎం చేత మీ పనులు చేయించే బాధ్యత నేను, గంప గోవర్ధన్ అన్న తీసుకుంటం' అని హామీ ఇచ్చారు. 'గజ్వేల్‌లో కేసీఆర్ గత రెండు పర్యాయాల నుంచి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా పని చేస్తున్నరు. ఆ ఏరియా ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది. గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి ఆ అథారిటీకి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఫరీద్‌పేటకు చెందిన ముత్యంరెడ్డి అనే అధికారిని డెవలప్‌మెంట్ అధికారిగా పెట్టినం. ఆయన నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా నేరుగా సీఎంతో, సీఎస్‌తో ఇతర అధికారులతో మాట్లాడి పరిష్కరించే వారు. కావాలంటే ఆ అధికారినే మీ నియోజవర్గ డెవలప్‌మెంట్ అథారిటీకి అధికారిగా పెట్టుకుందాం. ఆయన, నేను, గోవర్ధన్ అన్న కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగంగా చేయిస్తం. ఒక్కసారి కామారెడ్డి ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అయితే మీకు ఇన్ని సౌలత్‌లు ఉంటయ్. రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా కామారెడ్డి మారుతుంది' అని మంత్రి కేటీఆర్ చెప్పారు. 'గంప గోవర్ధనన్న హయాంలో కామారెడ్డి జిల్లా కేంద్రం అయ్యింది. పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగనయ్. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నం. ఈ నెల 9న కామారెడ్డిలో జరిగే కేసీఆర్ బహిరంగసభకు ప్రతి వార్డు నుంచి 1000 మందికి తగ్గకుండా ప్రజలు వచ్చి జయప్రదం చేసేలా మీరు కృషి చేయాలి. సీఎం మీటింగ్‌ను జయప్రదం చేయాలని పట్టణంలోని ప్రతి తల్లిని, ప్రతి చెల్లిని కోరాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ సంక్షేమ పథకాలను వారికి గుర్తుచేసి ఓట్లడగాలి. స్వాతిముత్యంలో కమల్‌హాసన్ ఉద్యోగం కోసం సోమయాజులు వెంటపడ్డట్టు.. మీరంతా ఓట్ల కోసం ప్రజల వెంట పడాలి' అని మంత్రి సూచించారు. 'మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెలంగాణలోని ప్రతి వ్యక్తికి కేసీఆర్ బీమా సౌకర్యం కల్పించబోతున్నాం. పద్దెనిమిదేళ్లు పైబడిన అర్హురాలైన ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3000 భృతి చెల్లించనున్నాం. ఇవన్నీ మ్యానిఫెస్టోలో చేర్చాం. గతంలో మ్యానిఫెస్టోలో చేర్చని పనులు కూడా చేశాం. ఇప్పుడు మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం. ఎమ్మెల్యే గోవర్ధన్ అన్నతో కలిసి మీరంతా నియోజకవర్గంలోని వివిధ సంఘాలను కలుపుకుని పోవాలి. అందరి మద్దతు కూడగట్టి కేసీఆర్‌ను బంపర్ మెజారిటీతో గెలిపించాలి. కామారెడ్డిలో కేసీఆర్ గెలుపు ఖాయం. కానీ బంపర్ మెజారిటీతో గెలిపించడం ముఖ్యం' అని మంత్రి చెప్పారు.

## బీఆర్ఎస్ పాలనలో ఎంపీకే రక్షణ లేదు


**సామాన్యుల పరిస్థితి ఏంటి ● సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,అక్టోబర్ 31 (సమ సమాజం):** దుబ్బాక ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తికి సరైన భద్రత ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు అస్సలు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనల్లో ఎంపీకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? అని అడిగారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన నిందితుడిని పట్టుకున్న ప్రభుత్వం దాడి ఎందుకు చేశాడని విచారణ చేసి నిజా నిజాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి విపక్షాలపై దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ భట్టి విక్రమార్క మండిపడ్డారు. దర్యాప్తు సంస్థలు, పోలీసులను మీ దగ్గర పెట్టుకుని దాడికి నిరసనగా బంద్ కాల్ ఇస్తామని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉంది అని భట్టి విక్రమార్క అన్నారు. బంద్ కాల్ పిలుపు ఎవరిపైన ఇస్తున్నారు? బంద్ దేని కోసం? మీ పాలనపైన మీరే ఇచ్చుకుంటారా? బంద్ పేరుతో బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారా? అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. దాడిపై సమగ్ర విచారణ చేసి నిజా నిజాలను బయట పెట్టండి అని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దాడులను ప్రోత్సహించదు అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే అహింస పార్టీ ఇటువంటి దాడులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తున్నది అని ఆయన తెలిపారు.

# సిద్దిపేటలో ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు

## కార్యకర్తల సమావేశంలో విపక్షాలకు హరీష్ రావు ప్రశ్నలు



**సిద్దిపేట, అక్టోబర్ 31 (సమ సమాజం):** చేసింది చెపుదాం.. సిద్దిపేట ప్రజల గౌరవాన్ని నిలబెడుదాం. ప్రజలు కోరే అభివృద్ధి చేసుకున్నాం. ప్రేమతో ప్రజలను ఓటు అడిగి మేనిఫెస్టోను' వివరించాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. అభివృద్ధి అంటే సిద్దిపేట నేనా అన్న ప్రతిపక్షాలు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతాయని ప్రశ్నించారు. అభివృద్ధిని ఓర్వ లేని మీకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సిద్దిపేటలో మనకు ఏపార్టీ తో పోటీ లేదు. మనకు మనకే పోటీ అని స్పష్టం చేశారు. మండలం మండలం పోటీ పడండి. ఎక్కువ శాతం తెచ్చుకున్న మండలానికి బహుమతి ఇస్తానని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి నేర్చుకునేలా చేసినం. సిద్దిపేట కార్యకర్తలకు ఎమ్మెల్యే, కార్యకర్త అనుబంధం కాదు. కుటుంబ అనుబంధం మనదని పేర్కొన్నారు. ప్రభాకరన్నకు అండగా ఉందాం. దుబ్బాక గెలుపు బాధ్యత మనపై ఉందని చెప్పారు. ఎవరికి ఆపద వచ్చినా కలిసి ఉన్నాం. కష్టపడి అభివృద్ధి చేసుకున్నాం. సిద్దిపేట అభివృద్ధి అడ్డుకున్న వాళ్లకు ఇక్కడ ఓటు అడిగే హక్కు లేదన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందని ఇల్లే లేదు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కర్ణాటకలో 5 గంటలు కరెంట్ ఇస్తున్నామని డీకే శివ కుమార్ చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక్కడా 5 గంటల కరెంట్ ఇస్తారని హెచ్చరించారు. మీరు నేను వేరు కాదు. మీ గౌరవం పెరిగితే, నా గౌరవం పెరిగినట్టే. సిద్దిపేట అంటే ఎంతో పేరు ఉంది. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.

## మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు

### పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి




**కొల్లాపూర్, అక్టోబర్ 31 (సమ సమాజం):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈ సభకు ప్రియాంక గాంధీ రావాల్సిందని.. కానీ, ఆమె ఆరోగ్యం బాగా లేకపోవడంతో రాలేకపోయారని చెప్పారు. మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. నీ ఇంట్లో నలుగురు ఉంటే నాలుగు పదవులు ఇచ్చావు.. మూడో సారి వస్తే వాళ్ళ ఇంట్లో మనవడు..కూడా పదవులు ఇచ్చు కోవడానికా..? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. 'తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి ఈ సారి అధికారం ఇవ్వండి. నల్లమల బిడ్డగా అడుగుతున్న 14 సీట్లు గెలిపించండి. పాలమూరు ను పసిడి పంటల జిల్లాగా మార్చాలి అంటే మనవాడే కీలక పదవిలో ఉండాలి. ఇవాళ నన్ను కాంగ్రెస్ అధ్యక్షుడు గా.. అవకాశం ఇచ్చారు సోనియాగాంధీ. ఈ సారి.. 14 సీట్లు గెలిపించండి. మా ఆరు గ్యారెంటీ లే..మా అభ్యర్థులు. కేసీఆర్ కి బుద్ది ఉందా. కాంగ్రెస్ వస్తే రైతు బంధు రాదు అని అనడానికి బుద్ధి ఉండాలి. రైతులకు 15 వేలు.. భూమి లేని వాళ్లకు 12 వేలు ఇస్తాను అని సోనియాగాంధీ చెప్పింది వినలేదా..? ఇందిరమ్మ ఇళ్ల ఇస్తాం.. దుబ్బాక లో వాళ్ళ అభ్యర్థి ని ఎవడో కత్తి తో పొడిచాడు. కేసీఆర్.. కాంగ్రెస్ మీద నెపం మోపుతున్నాడు. మేము కత్తులతో పొడిచే వాళ్ళమే అయితే..నువ్వు..ని కొడుకు..అల్లుడు తిరిగే వాళ్ళా..? దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన కుటుంబం మా పార్టీ. చిల్లర మల్లారా మాటలు మాట్లాడితే..చూస్తూ ఊరుకునేది లేదు' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎంపీపై దాడి ఏ పరిస్థితిలో చేశాడో?



## వాస్తవాలు విచారణలో బయటకు వస్తాయి

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల, అక్టోబర్ 31 (సమ సమాజం):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని 25 వ వార్డ్ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏ రాజకీయ నాయకుడు గొప్పవాడు కాదు లక్ష్యం గొప్పది ఆశయం గొప్పది.. సీఎం కేసీఆర్ లేకుంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లేదు అని అనడం ఆయన అహంకారానికి నిదర్శనం.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగుల పాత్ర కీలకం అని ఆయన తెలిపారు. తెలంగాణ, రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు, ఉద్యోగుల ఆత్మ బలిదానాలతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ ఒక భాగం మాత్రమే.. రాజకీయాల్లో భౌతికదాడులతో ఎవరికి లబ్ధి జరగదు.. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి రాజకీయ పార్టీ కుట్ర అయితే ఆ పార్టీకి నష్టం జరుగుద్ది అని ఆయన పేర్కొన్నారు. ఎంపీపై దాడి ఏ పరిస్థితిలో చేశాడో వాస్తవాలు విచారణలో బయటకు వస్తాయి.. నా కార్యకర్తలకు ఒక్కటే చెప్తాను ఎవరైనా ఏదైనా అంటే ఓపిక పట్టండని అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పారు. అయితే, నిన్న దుబ్బాకలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రచారం చేస్తుండగా రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలతో గజ్వేల్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసిన తర్వాత.. హైదరాబాద్ లోని యశోదా హస్పటల్ కు తరలించారు.. అక్కడ డాక్టర్లు దాదాపు నాలుగు గంటల పాటు సర్జరీ చేసి ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 31 (సమ సమాజం):** :రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీ నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగా ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో వీహెచ్‌పీ నాయకుడు గుబ్బ భరత్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకొండ రాఘవేందర్ గుప్తా, విట్యాల రామేశ్వర్, గుండ్ల ప్రమోద్, కొట్ర శ్రీనివాస్, వలకొండ చంద్రశేఖర్, దండు రాఘవేందర్, గౌడంపల్లి శ్రీనివాస్, శేఖర్ మహబూబ్‌నగర్ పట్టణంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూడా డైరెక్టర్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, ఎదిరే ప్రమోద్ కుమార్, రేగూరి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా వెంకటేశ్వర్లు, భీమ శరత్ ఉన్నారు.

# మధ్యంతర బెయిల్‌కే ఇంత సంబరాలా

### స్కిల్ కేసులో పక్కా ఆధారాలు ఉన్నాయి

### పెండ్యాల శ్రీనివాస్ వస్తే నిజాలు బయటపడతాయి

### ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి



**అమరావతి, అక్టోబర్ 31 (సమ సమాజం):** చంద్రబాబునాయుడు విడుదల పై టీడీపీ సంబరాలు చేసుకోడానికి సిగ్గుండాలని ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. చంద్రబాబుకు ఆరోగ్య కారణాలతో కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందే తప్ప..మరోటి కాదన్నారు. స్కిల్ కేసులో ఆయన పాత్ర స్పష్టంగా ఉందన్నారు. ఈ అంశంపై ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడారు. . నిజం ఎక్కడ గెలిచింది స్కిల్ స్కామ్ జరగలేదా..? పెండ్యాల శ్రీనివాస్ పారిపోవడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కంటి ఆపరేషన్ చేయించుకోవడం కోసం బెయిల్ మంజూరు చేశారు. వ్యవస్థను మేనేజ్ చేస్తే ఇప్పుడు చంద్రబాబు బయటికీ ఎలా వచ్చారు. నువ్వు రోగివా..? వీర యోధుడివా అని ప్రశ్నించారు. చంద్రబాబు కేసు మెరిట్ చర్చ జరిగిందా అని ప్రశ్నించారు. చంద్రబాబు తప్పించుకోవడానికి వీలు లేదు. ఇంతకాలం వ్యవస్థలను మేనేజ్ చేశారని సజ్జల ఆరోపించారు. రాజమండ్రి నుంచి ర్యాలీ నిర్వహిస్తామని అంటున్నారని ప్రజలు ఏమనుకుంటారని సజ్జల ప్రశ్నించారు. మధ్యంతర బెయిల్ రాగానే నిజం గెలిచినట్టా అని సజ్జల ప్రశ్నించారు. వ్యవస్థలను చంద్రబాబు మేనేజ్ చేస్తారని సజ్జల విమర్శించారు. స్కిల్ కేసులో డబ్బులు షెల్ కంపెనీలకు దారి మళ్లాయా? లేదా అని ప్రశ్నించారు. సానుభూతి కోసం బెయిల్ తెచ్చుకుని.. జనాలకు చంద్రబాబు ఏం చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. నిజంగా చంద్రబాబు అనారోగ్యంగా ఉంటే చికిత్స చేయించుకోవాలని అన్నారు. చికిత్స తర్వాత చంద్రబాబు జైలుకెళ్లాల్సిందే నని చెప్పారు. చంద్రబాబు నిర్దోషి అయితే ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌పై స్పందించాల్సిన అంశమే కాదన్నారు.. ఇది కేవలం ఆరోగ్య కారణాల పై ఇచ్చిన మధ్యంతర బెయిల్.. చెప్పుకోవటానికి కూడా న్యూసెన్స్ గా ఉండే చర్మ వ్యాధులు చంద్రబాబుకు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇక, చంద్రబాబుకు ఉన్న చర్మ వ్యాధులను ప్రాణాంతకం అన్నట్లు చూపించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.. మధ్యంతర బెయిల్ వచ్చిందని సంబరాలు చేసుకునే వారికి సిగ్గు ఉందా? అంటూ మండిపడ్డారు. కేసు మెరిట్ చర్చ జరిగిందా? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇస్తూ.. వ్యవస్థలను మేనేజ్ చేస్తే ఇప్పుడు చంద్రబాబు బయటకు ఎలా వస్తాడు? అని ప్రశ్నించారు. . ఇప్పుడు మధ్యంతర బెయిల్ రావటమే మాకు వ్యవస్థలను మేనేజ్ చేసే అలవాటు లేదు అనటానికి ఉదాహరణగా పేర్కొన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాయి. లయన్ ఈజ్ బ్యాక్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. దీనిపై సజ్జల మండిపడ్డారు. చంద్రబాబు జైల్లో ఉన్నా.. బయట ఉన్నా పెద్ద తేడా ఉండదన్నారు. బయట ఉంటేనే పొలిటికల్ ఫైట్ ఉంటుందన్నారు.

# మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు

## పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు

**జాల్నా, అక్టోబర్ 31 (సమ సమాజం):** మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొంత కాలంగా మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌తో జరుగుతున్న ఉద్యమం ఇప్పుడు మహారాష్ట్రలో శరవేగంగా వ్యాపిస్తోంది. ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్న మనోజ్ జరంగే గత వారం రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. అలానే ఉద్యమంలో పాల్గొన్న యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే చాలంది యువత ప్రాణాలను కోల్పోయారు. కాగా సోమవారం నిరాహార దీక్ష చేస్తున్న మనోజ్ జరంగే ఆరోగ్యం క్షీణించింది. దీనితో ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి లోనైనా ఉద్యమకారులు ముఖ్యమంత్రి షిండేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జరంజే పరిస్థితిని చూసి ఉద్వేగానికి లోనైనా ఆందోళనకారులు ఆయన పరిస్థితిని సీఎం పట్టించుకోలేదని ఆరోపించారు. దీనితో ఉద్యమకారులు ఎమ్మెల్యేల నివాసాలకు, కార్యాలయాలకు , దుకాణాలకు నిప్పు పెడుతున్నారు. దీనితో మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధికారులు సెక్షన్ 144 విధించింది. అలానే ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. కాగా ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని దాదాపు 32 ఏళ్ల క్రితం మరాఠా రిజర్వేషన్‌పై తొలిసారి ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మత్తడి లేబర్ యూనియన్ నాయకుడు నాయకత్వం వహించారు. అయితే మనోజ్ జరంగే నేతృత్వంలో ఈ ఉద్యమం మళ్ళీ మొదలయింది. ఈయన జాల్నాలో నిరాహార దీక్షకు కూర్చున్నారు. కాగా బీడ్ జిల్లాలో నిరసనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు దీనితో బీడ్ ఉద్యమానికి కేంద్రంగా మారింది.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది

### దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం

### కాంగ్రెస్ హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు

### బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటే

### కొల్లాపూర్ బహిరంగ సభలో రాహుల్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, అక్టోబర్ 31 (సమ సమాజం):** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. రెండో విడత ప్రచారంలో భాగంగా రెండు రోజుల నుంచి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటించారు. ఇవాళ.. ప్రియాంక గాంధీ పర్యటించాల్సి ఉండగా.. అనారోగ్య కారణాలతో చివరి నిమిషంలో కొల్లాపూర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీంతో ఉమ్మడి మహమూబ్ నగర్‌లోని కాంగ్రెస్ కొల్లాపూర్ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కొల్లాపూర్ సభ అనంతరం మేడ్చల్, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్ సభల్లో రాహుల్ పాల్గొని ప్రసంగిస్తారు. ప్రియాంక గాంధీ పర్యటన రద్దవ్వడంతో ఒక్కరోజు ముందుగానే తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ.. కొల్లాపూర్ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. వాస్తవానికి ఇక్కడకు ప్రియాంక గాంధీ రావాలని.. కానీ, తాను ఇక్కడకు వచ్చానని.. ఇది రాజకీయ అనుబంధం కాదని.. కుటుంబ అనుబంధమంటూ తెలిపారు. ఈ రోజు కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశం ఉన్నా.. తమ దగ్గరికి రావాలన్న ఉద్దేశంతో వచ్చానంటూ తెలిపారు. ఈ ఎన్నికల్లో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరు జరగబోతుందని రాహుల్ పేర్కొన్నారు. ఒకవైపు కేసీఆర్ కుటుంబం.. మరోవైపు యావత్ తెలంగాణ సమాజం.. మహిళలు, నిరుద్యోగులు ఉన్నారంటూ రాహుల్ పేర్కొన్నారు. దొరల తెలంగాణలో ఏం జరుగుతోందో అందరికీ తెలిసిందేనంటూ తెలిపారు. ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని.. అవినీతికి పాల్పడిందంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్.. బీజేపీ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాయంటూ తెలిపారు. తమది దొరల పాలన కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని.. పేదలకు భూములు పంచామని రాహుల్ గాంధీ తెలిపారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, సింగూర్ ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ధరణి ఫోర్టల్ వల్ల నష్టం జరిగిందని తెలిపారు. కేవలం కేసీఆర్ కుటుంబానికి, వాళ్ల ఎమ్మెల్యేలకే లాభం చేకూరిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కలలు కన్నది దొరల తెలంగాణ కోసం కాదని.. ప్రజల తెలంగాణ కోసమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రభుత్వం సంస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. అందరినీ అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలు బీఆర్ఎస్ .. కాంగ్రెస్ మధ్యనే జరుగుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కావాలని సీబీఐ, ఈడీ లాంటి సంస్థలతో దాడులు చేపిస్తున్నారని.. వారికి సంబంధించిన వారిపై మాత్రం దాడులు లేవని తెలిపారు. ఎంఐఎం బీజేపీ కోసమే అంతటా ఎన్నికల్లో పోటీ చేస్తుందని రాహుల్ పేర్కొన్నారు. బీజేపీకి అవసరమైనప్పుడల్లా ఎంఐఎం పోటీ చేస్తుందని.. తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ ను కేంద్రంలో బీజేపీని ఓడిస్తామని రాహుల్ తెలిపారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని.. కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉందని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస కు సమయం వస్తుందని .. ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని.. తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజాపాలన వస్తుందని తెలిపారు. ఈ రోజు మాజీ ప్రధాని ఇంధీరా గాంధీ వర్ధంతి అని.. మన బంధం రాజకీయ బంధం కాదని.. కుటుంబ బంధమని తెలిపారు. ఇంధీరా గాంధీకి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు తెలంగాణ సమాజం అండగా నిలిచిందని.. జీవితంలో మరువనంటూ రాహుల్ పేర్కొన్నారు. అందరి కలను సాకారం చేయడానికి సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారని.. ఆ ఆకాంక్షలు నెరవేరలేదని తెలిపారు.



# యాపిల్ సంస్థ నుంచి ప్రతిపక్ష ఎంపీలకు అలర్ట్



## కేంద్రం హ్యాక్ చేస్తోందని ప్రతిపక్షాల ధ్వజం

● దేశంలో దుమారం రేపిన 'ఆపిల్ ఫోన్ హ్యాకింగ్' అలర్ట్ ● ప్రతిపక్షాల హ్యాకింగ్ ఆరోపణలపై స్పందించిన కేంద్రం ● దర్యాప్తునకు ఆదేశించిన కేంద్రం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 31 (సమ సమాజం):** పలు ప్రతిపక్ష ఎంపీలకు యాపిల్ సంస్థ వార్నింగ్ అలర్ట్ పంపింది. ప్రతిపక్ష ఎంపీల యాపిల్ ఐడీ ఆధారంగా స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్స్ తమ ఐఫోన్, ఈ-మెయిల్స్ హ్యాక్ చేస్తున్నట్లు యాపిల్ హెచ్చరించింది. వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మెసేజ్ అందుకున్న వారిలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, శివసేన(ఉద్దవ్ వర్గం) ఎంపీ ప్రియాంక చతుర్వేది ఉండడం గమనార్హం. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, శశి థరూర్‌లతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు తమ ఫోన్‌లు, ఈమెయిల్స్‌లో యాపిల్ నుంచి మెసేజ్‌లు వచ్చాయని, రాష్ట్ర ప్రాయోజిత దాడికి పాల్పడే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. వారు తమ సోషల్ మీడియా ఖాతాల్లో యాపిల్ నుంచి వచ్చిన అలర్ట్ మెసేజ్ స్క్రీన్ షాట్‌లను షేర్ చేశారు. "ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హ్యాకర్లు మీ ఐఫోన్‌ను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మీ ఫోన్‌లోని సున్నితమైన సమాచారంతోపాటు, కమ్యూనికేషన్స్, కెమెరా, మైక్రోఫోన్‌లను వారు యాక్సెస్ చేసే అవకాశం ఉంది" అనేది యాపిల్ ప్రతిపక్ష నేతలకు పంపిన మెసేజ్‌లోని సారాంశం.కేంద్రంలోని బీజేపీ సర్కారు తన ఫోన్, ఈ-మెయిల్‌ను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపణలు చేశారు. ఇండియా కూటమి ఎంపీల ఫోన్లను హ్యాక్ చేసేందుకు కేంద్రం యత్నింస్తోందని ఆమె ఆరోపించారు. తనతో సహా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, శశిథరూర్, ప్రియాంక చతుర్వేది, సీతారాం ఏచూరి, పవన్ ఖేరా, రాహుల్ గాంధీ కార్యాలయానికి యాపిల్ నుంచి వార్నింగ్ మెసేజ్‌లు వచ్చాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కంటే ఇది దారుణమని టీఎంసీ ఎంపీ మహువా మెయిత్రా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరరూర్ కూడా ఇదే విషయాన్ని పేర్కొన్నారు. తనకు కూడా యాపిల్ నుంచి హెచ్చరిక సందేశం వచ్చినట్లు వెల్లడించారు. తన ఫోన్, ఈ-మెయిల్ లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొంటూ ట్విటర్‌లో పీఎంవోను ట్యాగ్ చేశారు. ప్రభుత్వానికి చేయడానికి ఇంతకుమించిన ముఖ్యమైన పని మరేం లేదా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వీరితో హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ హెచ్చరికను అందుకున్నారు. తనకు వచ్చిన మెసెజ్‌ను ఒవైసీ ట్విటర్‌లో పంచుకున్నారు. 'ప్రియమైన మోడీ ప్రభుత్వం, మీరు ఇలా ఎందుకు చేస్తున్నారు' అని సోషల్‌మీడియా వేదికగా కాంగ్రెస్ నేత పవన్ ఖేదా రాశారు.ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.. తన ఫోన్ తయారీదారు నుంచి 'తన ఫోన్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న రాష్ట్ర-ప్రాయోజిత దాడి చేసేవారు' గురించి తనకు హెచ్చరిక వచ్చిందని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా కూడా 'తన ఫోన్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్స్' గురించి తన ఫోన్ తయారీదారు నుండి తనకు హెచ్చరిక వచ్చిందని చెప్పారు. ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ, 'ఈ అలర్ట్ తప్పని ప్రభుత్వం చెప్పాలి ఏం జరుగుతోంది? దూకుడు రాజకీయాల కింద డిజిటల్ ప్రపంచాన్ని సృష్టిస్తున్నారా? ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో, ఏం మాట్లాడుతున్నారో చూడాలి. ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాలి, దీనికి మంత్రిత్వ శాఖ ఉంది, ఏం చేస్తున్నారు?" అని అన్నారు. ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ, 'ఇది చాలా బాధాకరమైన విషయం, ఈ సమాచారం ఉదయం అందింది. కంపెనీ ద్వారా ఈ రకమైన సందేశం వచ్చింది. మీ ఫోన్‌ను రాష్ట్రం హ్యాక్ చేస్తుందని మెసేజ్‌లో చెబుతున్నారు. పాపం, వారు ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, గోప్యతను కూడా తొలగించాలనుకుంటున్నారు. దేనికి గూఢచర్యం? దీనిపై విచారణ జరపాలి." అని పేర్కొన్నారు. దేశంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఏ మాత్రం హ్యాకింగ్‌కు ఆస్కారం లేని ఆపిల్ ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయంటూ సాక్షాత్తూ ఆపిల్ సంస్థే చెప్పడంతో కలకలం రేగింది. విపక్ష నేతల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని కాపాడడం కోసమే కేంద్రం ట్యాపింగ్ చేస్తోందని, ఆపిల్ నుంచి వచ్చిన ఈమెయిల్స్ ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వంలో నెంబర్‌వన్ అదానీ మారిపోయారని మండిపడ్డారు రాహుల్. అదానీ ఆదేశాలను ప్రధాని మోదీ, అమిత్‌షా పాటిస్తున్నారని ఆరోపించారు. ఫోన్లు హ్యాక్ అవుతున్నాయంటూ అసదుద్దీన్ ఒవైసీ, కేసీ వేణుగోపాల్, మహువా మొయిత్రా, శశి థరూర్, సీతారాం ఏచూరి, రాఘవ్ చడ్డాకు ఆపిల్ నుంచి ఈమెయిల్ వచ్చింది. ఈ మెయిల్స్‌ను స్క్రీన్‌షాట్లుగా పెట్టి ఎంపీలు ట్వీట్ చేశారు. కేంద్రం తమపై నిఘా పెట్టిందని విపక్ష ఎంపీలు ఆరోపించారు. మరోవైపు పలువురు జర్నలిస్టులకు కూడా మీ ఫోన్లు హ్యాక్ అయ్యే ప్రమాదముందని ఆపిల్ నుంచి ఈమెయిల్ వచ్చింది. అయితే ఈ ఇష్యూపై యాపిల్ సంస్థ స్పందించింది. అలర్ట్ మెసేజ్ ఏ దేశాన్ని ఉద్దేశించి పంపలేదని.. 150కి పైగా దేశాల్లో తమ వినియోగదారులకు థ్రెట్ నోటిఫికేషన్లు పంపినట్లు యాపిల్ సంస్థ వెల్లడించింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. తమ ఐఫోన్‌లను హ్యాక్ చేసే అవకాశం ఉందని టెక్ దిగ్గజం యాపిల్ నుంచి పలువురు పార్లమెంట్ సభ్యులకు అందిన హెచ్చరికలపై కేంద్రం విచారణకు ఆదేశించిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులతో పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆందోళన చెందుతోందని.. ఈ సమస్యపై ఆపిల్ సమాచారం అస్పష్టంగా ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు అశ్విని వైష్ణవ్ ట్విట్ కూడా చేశారు. Apple నుంచి వచ్చిన నోటిఫికేషన్ గురించి కొంతమంది ఎంపీలు, ఇతరుల నుంచి మేము మీడియాలో చూసిన ప్రకటనల గురించి మేము ఆందోళన చెందుతున్నాము. మీడియా నివేదికల ప్రకారం వారు అందుకున్న నోటిఫికేషన్‌లో వారి పరికరాలపై దేశ ప్రాయోజిత దాడుల గురించి ప్రస్తావించారు.. ఈ సమస్యపై Apple అందించిన సమాచారం అస్పష్టంగా ఉంది.. నిర్దిష్టంగా లేదు. అసంపూర్ణమైన సమాచారం ఆధారంగా ఈ నోటిఫికేషన్‌లు ఉండవచ్చని Apple పేర్కొంది. కొన్ని Apple థ్రెట్ నోటిఫికేషన్‌లు తప్పుడు అలారాలు లేదా కొన్ని దాడులు గుర్తించలేమని కూడా పేర్కొంది. Apple లు పరికరాలలో సురక్షితంగా ఎన్‌క్రిప్ట్ చేయబడతాయని, వినియోగదారు స్పష్టమైన అనుమతి లేకుండా వాటిని యాక్సెస్ చేయడం లేదా గుర్తించడం చాలా కష్టమని Apple పేర్కొంది. ఈ ఎన్‌క్రిప్షన్ యూజర్ Apple ని రక్షిస్తుంది. అది ప్రైవేట్‌గా.. సురక్షితంగా ఉండేలా నిర్ధారిస్తుంది. భారత ప్రభుత్వం పౌరులందరి గోప్యత, భద్రతను రక్షించడంలో తన పాత్రను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది. ఈ నోటిఫికేషన్‌ల ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. అటువంటి సమాచారం, విస్తృతమైన ఊహాగానాల దృష్ట్యా, రాష్ట్ర ప్రాయోజిత దాడులపై నిజమైన, ఖచ్చితమైన సమాచారంతో విచారణలో భాగస్వామ్యం కావాలని మేము Apple ని కూడా కోరాము". అంటూ అంటూ కేంద్రమంత్రి ట్విట్ చేశారు.

# ఎలక్షన్ కోడ్ పాటించాలి

● నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి ● ర్యాలీ, సభలకు ముందస్తు పర్మిషన్ తప్పనిసరి ● నిబంధనలు పాటించకపోతే కటినమైన చర్యలు ● కొత్త ఓటర్ నమోదు గడువు ముగిసింది

● హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్ 31 (సమ సమాజం):** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సభలు సమావేశాలు ర్యాలీలకు ముందస్తుగా పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్. నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలక్షన్ కోడ్ పాటించాలని సూచించారు. ఇక కొత్త ఓటర్ నమోదు గడువు ముగిసిందని, నిబంధనలు పాటించకపోతే కటినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిలో భాగంగా రాజకీయ పార్టీలు ఇతర పార్టీల పాలసీలు, కార్యక్రమాలను, గత రికార్డులను, పనులను విమర్శించకూడదన్నారు. నోటిఫికేషన్ తేదీ నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలన్నారు. ప్రచారంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా ముందస్తు పర్మిషన్ తీసుకోవాలన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే స్థలం, సమయం తదితర వివరాలను స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రచారంలో భాగంగా ఉపయోగించే లౌడ్ స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు ఎన్నికల అధికారి. ఎవరైనా సభలో ఆటంకం కలిగించిన పోలీసు అధికారుల సహాయం తీసుకోవాలన్నారు. ప్రచారంలో పాల్గొనే కార్యకర్తలు బ్యాడ్జెస్, ఐడెంటి కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. రాజకీయ నాయకులు పంపిణీ చేసే ఓటరు స్లిప్ లో ఎటువంటి సింబల్ గానీ, పార్టీ గుర్తు ఉండకూడదన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు రాజకీయ నాయకులు ఎలక్షన్ కమిషన్ పరిశీలకులకు, రిటర్నింగ్ అధికారికి, జోనల్, సెక్టర్ మెజిస్ట్రేట్ కు, సీఈవో, ఈసీఐకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రచారంలో కుల, మత, వర్గాల పై ఓటర్లను ఓట్లు అడగకూడదని పేర్కొన్నారు. కుల, మత, భాష లను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయకూడదని అన్నారు. ప్రార్థన స్థలంలో ఎటువంటి ప్రచారం నిర్వహించకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపు రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్లకు ఉచితాలు అందించకూడదన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ఎటువంటి ప్రచారం నిర్వహించకూడదని, ఏజెంట్లు, అభ్యర్థులు పెద్ద మొత్తంలో నగదును తీసుకెళ్లకూడదని, ఇతర పార్టీల పోస్టర్లను తొలగించకూడదని తెలిపారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదు అని అన్నారు. ఎన్నికల సమయంలో లిక్కర్ ను పంపిణీ చేయకూడదని తెలిపారు. నవంబర్ 3వ తేదీన రిటర్నింగ్ అధికారులు ఫారం-1 ద్వారా నోటిఫికేషన్ జారీచేసే నామినేషన్ల స్వీకరణ చేపడతారు. నామినేషన్ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకోవచ్చునీ వివరించారు. నవంబర్ 3వ తేదీ నుండి నవంబర్ 10వ తేదీ వరకు పనిదినాల్లో నామినేషన్లను స్వీకరించనున్నారు. అఫిడవిట్ లోని అన్ని కాలమ్స్‌ను తప్పనిసరిగా నింపాలని తెలిపారు. అభ్యర్థి నామినేషన్ తో పాటు ఎలక్టోరల్ పేరు ఉన్న కాపీ ని జతచేయాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి గుర్తింపు పొందిన జాతీయ పార్టీ కానీ, రిజిస్ట్రేషన్ పార్టీ చెందిన చో కేవలం ఒకరు మాత్రమే ప్రపోజ్ చేయవచ్చని, ఇండిపెండెంట్ లకు పది మంది ప్రపోజ్ చేయాలన్నారు. నామినేషన్ పత్రాలను ఆన్ లైన్ ద్వారా కూడా స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రాలు అభ్యర్థి కానీ, ప్రపోజల్ కానీ, ఎలక్షన్ ఏజెంట్ కానీ ఆథరైజ్డ్ పర్సన్ అందించాలన్నారు. హార్డ్ కాఫీని మాత్రం రిటర్నింగ్ అధికారి సూచించిన తేదీన హర్డు కాఫీ సమర్పించాలని అన్నారు. నామినేషన్ వేసేటప్పుడు ఆర్.ఓ కార్యాలయంలో అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థులు తమ క్రిమినల్ రికార్డు లను లీడింగ్ న్యూస్ పేపర్స్, టి.వి ఛానళ్ల లో పబ్లిష్ చేయాలని తెలిపారు. అభ్యర్థితో పాటు ఆర్.ఓ కార్యాలయానికి మూడు వాహనాలు మాత్రమే పర్మిషన్ ఉంటుందన్నారు. నామినేషన్ ముగిసిన అనంతరం ఓటరు స్లిప్ లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి Proud to be voter అనే అంశంతో స్టిక్కర్లు అతికించి అవగాహన కల్పించడంతో పాటు ఇంటికి కరపత్రాల ద్వారా ఓటు పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ను నోడల్ ఆఫీసర్ ద్వారా సిబ్బంది



పేర్లను స్వీకరించి వారికి అందజేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రింటింగ్ మెటీరియల్ పై పబ్లిషర్ పేరు, అడ్రెస్ పొందుపర్చడంతో పాటు ఎన్ని ప్రతులను ప్రింటింగ్ చేస్తున్నారో వివరించి ప్రింటర్ పేరు అడ్రస్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో వినియోగించే పోస్టర్లు, బ్యానర్లు తదితర సామాగ్రి పై రేట్ చార్ట్ ప్రకారంగా ఖర్చులు జమ చేయాలని అన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల ఆర్.ఓ ల ఫోన్ నెంబర్లు పొలిటికల్ ఏజెంట్లకు ఆర్.ఓ ద్వారా ఈ.వీ.ఎం ల పనితీరు పై అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీ లు కోరగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలు తెలిపారు. కొన్ని చోట్ల వాల్ పెయింటింగ్ లను తొలగించడం లేదని వాటి పై చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధి కోరగా ఎక్కడ ఖచ్చితమైన స్థలం ప్రదేశం తెలిపితే తొలగించడం జరుగుతుందన్నారు. అక్కడిక్కడే ఫ్లయింగ్ స్క్వాడ్ కు ఫోన్ చేసి తొలగింపు దృశ్యాలు సిసి టివి ద్వారా వారికి చూపించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ శాతం పెరిగేందుకు చర్యల పై రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధి కోరగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లకు ఓటరు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు కళాశాలలో యువతీ యువకలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని తెలిపారు. ఏజెంట్ లకు, పార్టీ ప్రతినిధులకు ఈ.వి.ఎం ల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. నామినేషన్ సందర్భంగా అభ్యర్థుల కోసం ఆర్.ఓ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ప్రతినిధులు కోరగా ఏ ఆర్ ఓ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఇప్పటికీ జరిగిన ప్రాసెస్ ఒకెత్తు అయితే నవంబర్ 3వ తేదీ నుంచి జరిగే ప్రాసెస్ ఒకలా ఉంటుందన్నారు రోనాల్డ్ రాస్. ఇక ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మైనంపల్లి అధికార దుర్వినియోగం.. లోకాయుక్తలో ఫిర్యాదు



మైనంపల్లి హనుమంతరావు అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డాడని లోకాయుక్త లో ఓ న్యాయవాది ఫిర్యాదు చేశారు. మైనంపల్లి హనుమంత్ రావు, మైనంపల్లి వాణి, మైనంపల్లి రోహిత్ పై తెలంగాణ లోకాయుక్తకి సీనియర్ న్యాయవాది రామా రావు ఇమ్మానేని ఫిర్యాదు చేశారు. మైనంపల్లి అధికార దుర్వినియోగానికి పాల్పడి కోట్ల రూపాయల అవినీతి సొమ్ము కూడపెట్టినట్లు ఆయన ఆరోపించారు. తన కుటుంబ సభ్యులకు కోట్ల రూపాయల విదేశీ కార్లు, అరబ్బు గుర్రాలు, ఖరీదైన విలాస వస్తువులను బహుమతులుగా ఇచ్చాడని, 2017 ఎన్నికల అఫిడవిట్ లో తన ఆస్తి విలువ మూడున్నర కోట్లుగా, మైనంపల్లి వాణి గారి ఆస్తి సుమారు యాభై లక్షలుగా చూపించాడని తెలిపారు. రోహిత్ ఎటువంటి ప్రాక్టీస్ చేయకుండా 2020 లో డాక్టర్ పట్టా పొందాడని ఆయన వెల్లడించారు. సుమారు ఇరవై కోట్ల విలువైన పద్దెనిమిది విదేశీ కార్లు అవినీతి సొమ్ము తో కొనుగోలు చేసారని, కేవలం కార్లే కాదు, కోట్ల రూపాయల విలువ చేసే అరబ్ గుర్రాలు, విదేశీ పెంపుడు కుక్కలు, సొంత విమానాలు, విలాసవస్తువులు రోహిత్ స్వంతమని, ప్రజాప్రతినిధి అయిన మైనంపల్లి కుటుంబానికి చెందిన వేల కోట్ల ఆస్తులపై విచారణ చేపట్టవలసిందిగ ఆదేశాలు ఇవ్వవలసిందిగా లోకాయుక్తను రామారావు కోరారు.

## ట్యూషన్ టీచర్ ఇంట్లో శవమై తేలిన పదోతరగతి విద్యార్థి

**కాన్పూర్,అక్టోబర్ 31 (సమ సమాజం):** పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు విద్యార్థి కుటుంబ సభ్యులు ట్యూషన్‌కు పంపించారు. ఇలా టీచర్ దగ్గర ట్యూషన్‌కు వెళ్తున్న 17 ఏళ్ల బాలుడిని ట్యూషన్ టీచర్ ప్రియుడు హతమార్చిన ఘటన కాన్పూర్‌లో చోటుచేసుకుంది. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా టీచర్ ప్రేమికుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో నివాసముంటున్న 17 ఏళ్ల పదో తరగతి విద్యార్థి అతని ఇంటి సమీపంలో ఉండే రచిత అనే టీచర్ దగ్గరికి ప్రతిరోజు ట్యూషన్‌కు వెళ్లేవాడు. సాయంత్రం ట్యూషన్ చెబుతున్న ట్యూషన్ టీచర్ రచితకు ప్రభాత్ శుక్లా అనే ప్రియుడు ఉన్నాడు. ట్యూషన్ టీచర్, విద్యార్థి మధ్య ఏదో నడుస్తోందని అనుమానించిన ప్రియుడు బాలుడిని హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ప్లాన్ ప్రకారం.. రచిత పిలుస్తోందని విద్యార్థిని తనతో పాటు బైక్‌పై తీసుకెళ్లాడు. ఇద్దరూ కలిసి స్టోర్‌రూమ్‌లోకి వెళ్లినట్లు సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. 20 నిమిషాల తర్వాత ఆ గది నుంచి ప్రభాత్ శుక్లా ఒక్కడే బయటకి వచ్చాడు. అ తర్వాత అతడు దుస్తులు మార్చుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే బాలుడు రాత్రి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆ అబ్బాయి కోసం వెతకడం ప్రారంభించారు. ఎన్ని చోట్ల వెతికినా అబ్బాయి కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు సహా, ట్యూషన్ టీచర్ రచిత, మరో వ్యక్తిని అరెస్టు చేశారు. మరోవైపు కిడ్నాప్ చేసినట్లు విద్యార్థి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పకముందే.. బాలుడ్ని హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. నిందితుడు బాధితుడి కుటుంబానికి రాన్సమ్ నోట్ కూడా పంపి దానిని కిడ్నాప్ చేసినట్లుగా చూపించాడు. హత్యకు గురైన 17 ఏళ్ల బాలుడి తండ్రి కాన్పూర్‌లో పెద్ద వ్యాపారవేత్త అని తెలిసింది. హత్యకు ముందు బాలుడిని వదిలిపెట్టాలంటే రూ. 30 లక్షల రూపాయలు ఇవ్వాలని అతని తండ్రిని ప్రభాత్ డిమాండ్ చేశాడని పోలీసులు విచారణలో తేలింది. డబ్బు కోసమే బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు అంటున్నారు. మరోవైపు ఉపాధ్యాయ, విద్యార్థి సంబంధమే హత్యకు కారణమని మరో కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇదే కాకుండా.. ట్యూషన్ టీచర్, ప్రియుడి విషయంలో ఆమె భర్తకు చెప్తాడనే భయంతో విద్యార్థిని హత్య చేశారనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై తదుపరి విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. ఇది చాలా తీవ్రమైన విషయమని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.


# కరోనా తగ్గిపోయినా వెంటాడుతుంది

అప్రమత్తంగా ఉండాల్సిందే..

సడెన్‌గా ఎక్కువ వ్యాయామం చేయవద్దు

ఆక్సిజన్ సపోర్ట్‌లో ఉన్న వ్యక్తుల్లో అధిక ప్రమాదం

భారత మెడికల్ కౌన్సిల్ కీలక విషయాలు వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబర్ 31 (సమ సమాజం):** గర్బా, పెళ్లిలో డ్యాన్స్ చేస్తున్నప్పుడు, నడుస్తున్నప్పుడు, వివిధ కార్యకలాపాలు చేస్తున్నప్పుడు ప్రజలు గుండెపోటుకు గురవుతున్నారు. కోవిడ్ తర్వాత గుండెపోటు ప్రమాదం కేసులు విపరీతంగా పెరిగిపోయాయనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ICMR దీనికి సంబంధించి ఒక అధ్యయనాన్ని ప్రచురించింది. దీనికి సంబంధించి కేంద్ర ఆరోగ్య మంత్రి కరోనా బారినపడి కోలకున్న వ్యక్తులు.. ఒకటి రెండు సంవత్సరాల పాటు ఎక్కువ, భారీ వ్యాయామాలు చేయవద్దని సూచించారు. కోవిడ్ తర్వాత 10 నుండి 20 శాతం గుండెపోటు కేసులు వస్తున్నందున, ఈ వ్యక్తులు గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందంటున్నారు. అతిగా డ్యాన్స్, వ్యాయామం, మారథాన్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కోవిడ్ రోగులలో గుండెపోటు ప్రమాదంపై ఒక అధ్యయనంలో 10 నుండి 20 శాతం పోస్ట్-కోవిడ్ కేసులలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని వెల్లడించింది . కోవిడ్ సమయంలో ఆక్సిజన్ సపోర్ట్‌లో ఉన్న వ్యక్తులు, మితమైన, తీవ్రమైన కేటగిరీలో కరోనా సోకిన వ్యక్తులు గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో వెల్లడించారు. మీరు ప్రతిరోజూ వ్యాయామం చేయకపోతే..ఒకేసారి సడెన్‌గా భారీ వ్యాయామం చేయకూడదు..గార్బా అనేది భారీ వ్యాయామంగా పరిగణించబడుతుంది. 3-4 గంటలు గార్బా ఆడటం అంత సులభం కాదు. ఎప్పుడూ జిమ్‌కి వెళ్లని, డ్యాన్స్ చేయని, పరుగెత్తని, మారథాన్‌లో పాల్గొనని వ్యక్తులు..వైద్యుడిని సంప్రదించకుండా ఈ రకమైన కార్యకలాపాలు చేయకూడదు. కోవిడ్ సెకండ్‌వేవ్‌లో తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులు గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది . కోవిడ్ కారణంగా చాలా మంది Myocarditisతో బాధపడుతున్నారు. ఇది వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. ఇందులో గుండె కండరాలలో వాపు ఉంటుంది. దీని కారణంగా గుండె బలహీనంగా మారుతుంది. గుండె చప్పుడు అదుపులో ఉండదు. అడ్డుపడే ధోరణి పెరుగుతుంది. గుండె దెబ్బతింటుంది. ఇది ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ ప్రమాదానికి దారితీస్తుంది.ఆక్సిజన్ సపోర్ట్‌లో ఉన్న వ్యక్తులకు గుండె ఆగిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మయోకార్డిటిస్ సంభవించినట్లయితే, అది కొన్ని రోజుల చికిత్స తర్వాత నయం అవుతుంది. కండరాలు కోలుకుంటాయి. కోవిడ్‌తో బాధపడుతున్న వ్యక్తులు మయోకార్డిటిస్ నుండి కోలుకోవడానికి రెండు సంవత్సరాల వరకు పడుతుంది. DJ సౌండ్ కూడా గుండె సమస్యలు ఉన్నవారికి ప్రమాదకరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం హృద్రోగులు DJలు, డిస్కోలకు వెళ్లకూడదు.

# ఘనంగా సర్దార్ పటేల్ 148వ జయంతి

'రన్ ఫర్ యూనిటీ'లో పాల్గొన్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్





**కటక్,అక్టోబర్ 31 (సమ సమాజం):** ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా ఘనం జరిగాయి. యావత్ దేశం ఆయనను స్మరిస్తోంది. ఈ సందర్భంగా ఒడిశాలోని కటక్‌లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేతృత్వంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మరోవైపు సర్దార్ పటేల్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళులర్పించారు. దీనితో పాటు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సహా పలువురు నాయకులు పటేల్ చౌక్‌లో దేశ మొదటి హెూం మంత్రికి నివాళులర్పించడం ద్వారా సర్దార్ పటేల్‌ను స్మరించుకున్నారు. గుజరాత్‌లోని కెవాడియాలో 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోదీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్నారు మోదీ. ఈ పరేడ్‌లో మహిళా CRPF సిబ్బంది నిర్వహించిన సాహసోపేతమైన ఫీట్‌ను మోదీ ప్రశంసించారు. ఇక దేశవ్యాప్తంగా రన్ ఫర్ యూనిటీలో భాగంగా దేశ సమైక్యత కోసం పిల్లలు, పెద్దలు, యువత, మహిళలు పరుగులు తీశారు. జనమంతా ఉత్సాహంగా తెల్లటి రంగు టీషర్టులు, షర్టులు ధరించి, తమ చేతుల్లో నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోషల్ మీడియా ట్విట్టర్ ఎక్స్ ద్వారా షేర్ చేశారు. ఇది కాకుండా, మరికొన్ని చిత్రాలను ట్విట్టర్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. చిత్రాలతో పాటు, ప్రతి భారతీయుడి హృదయంలో సర్దార్ పటేల్ ఎప్పటికీ సజీవంగా ఉంటారని క్యాప్షన్‌లో రాసుకొచ్చారు. దేశాన్ని ఏకం చేసి రూపుదిద్దినందుకు ఆయనకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. దీనితో పాటు కటక్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాశారు. ఈ సందర్భంగా, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన స్వావలంబన కలిగిన దేశంగా మార్చాలనే సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశంలోని అనేక రాష్ట్రాల్లో రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీని రాజధాని లక్నోలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. జార?ండ్‌లోని రామ్‌గఢ్‌లోని పంజాబ్ రెజిమెంటల్ సెంటర్‌లో వందలాది మంది సైనికులు పరుగులు తీశారు. దీనితో పాటు రాజధాని ఢిల్లీలోని తుగ్లకాబాద్‌లో రన్ ఫర్ యూనిటీని కూడా నిర్వహించారు. ఇక్కడ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, దక్షిణ ఢిల్లీ ఎంపీ రమేష్ బిధూరి పచ్చజెండా ఊపి రన్ ను ప్రారంభించారు.

## నియోజకవర్గంలోని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు

**కరీంనగర్,అక్టోబర్ 31 (సమ సమాజం):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్. అనంతరం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గంలో 40 సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు వొడితల ప్రణవ్. 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని, మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పేదలు,ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, ఆరు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు మేనిఫెస్టోలో పేర్కొందన్నారు.

## నేడు వైఎస్సార్ అవార్డుల ప్రదానోత్సవం

### హాజరుకానున్న గవర్నర్, సీఎం జగన్



**అమరావతి,అక్టోబర్ 31 (సమ సమాజం):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డులు-2023ని అందజేయనుంది. ఏపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేపు (బుధవారం) విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే అవార్డుల ప్రదానోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారు. అయితే, నేడు వైఎస్సార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ఏ1- కన్వెన్షన్ హాల్‌లో జరుగనుంది. వైఎస్సార్ అవార్డుల్లో 23 లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్, 4 ఎచీవ్‌మెంట్ అవార్డులు.. వ్యవసాయం, కళలు, సాంప్రదాయాలు, తెలుగు భాష- సాహిత్యం, క్రీడలు, వైద్యం, మీడియా, సమాజ సేవ రంగాల్లో ప్రతిభావంతులకు ఈ అవార్డులు అందజేయనున్నారు. ఆయా రంగాల్లో ఎంపికైన వారికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవార్డుల ప్రదానోత్సవం చేయనున్నారు.

## డెంగ్యూ దోమలు నీరు లేకుండా కూడా జీవించగలవు

### ఐఐటీ శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడి

**బెంగళూరు, అక్టోబర్ 31 (సమ సమాజం):** డెంగ్యూ దోమలు నీటిలో వృద్ధి చెందుతాయని, అందువల్ల ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మనందరికీ తెలిసిందే. నీరు నిల్వ ఉన్న చోట, తడి ప్రదేశాలలో డెంగ్యూ దోమలు గుడ్లను పొదుగుతాయని ఇప్పటి వరకు అనుకున్నాం.. అయితే, ఇప్పుడు శాస్త్రవేత్తలు జరిపిన తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. IIT మండి శాస్త్రవేత్తలు ఇన్‌స్టెమ్ బెంగళూరు సహాయంతో ఇది సగం నిజం మాత్రమే అని కనుగొన్నారు. ఎందుకంటే డెంగ్యూ, జికా వైరస్‌లను వ్యాప్తి చేసే దోమల గుడ్లు నీరు లేకుండా కూడా జీవించగలవని గుర్తించారు. అంతేకాదు..తగిన పరిస్థితులు ఎదురైనప్పుడు అవి తిరిగి వాటి సంఖ్యను పెంచుతాయని చెప్పారు. %బాబాబా% బయాలజీ జర్నల్‌లో ఈ మేరకు ఒక నివేదిక ప్రచురించారు. నివేధిక ప్రకారం.. డెంగ్యూ, జికా వైరస్‌లను మోసే దోమల గుడ్లు నీరు లేకుండా కూడా జీవించగలవని ఐఐటీ శాస్త్రవేత్తలు ఒక పరిశోధనలో కనుగొన్నారు. నీరు లేని చోట దోమల గుడ్లు నిర్జలీకరణ స్థితిలోకి ప్రవేశిస్తాయని ఒక నివేదిక పేర్కొంది. ఈ మేరకు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. దోమల గుడ్లు నీరు లేకుండా కూడా వాటిని సజీవంగా ఉంచగల యంత్రాంగాన్ని కలిగి ఉన్నాయని తమ పరిశోధనలో వెల్లడించారు. ఇది నీటి కొరత వల్ల కలిగే నష్టాన్ని తట్టుకునేలా పిండాలను ఎనేబుల్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*,** Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA, **Printed at *Panidhar PUBLICATIONS.*** Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in